VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★★ Regd No. H. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

సంపుటి 20 సంచిక 27 | విజయవాడ 5-5-1970 మంగళవారం | 6 పేజీలు 12 పై.

INFORMATION & PUBLICITY DEPARTMENT ANDHRA PRADESH HYDERABAD
Ac. 1 Road. Hyderabad-A P
2013209

"లూపిక"

న్యూఢిల్లీ, మే 4.
కేరళలో 'లూపి' దరించిన ఒక స్త్రీకి ఆడశిశువు పుట్టిందనీ, ఆ శిశువుకు 'లూపిక' అని నామకరణం చేశారని నేడు లోక్‌సభలో వై. యస్. పి. సత్యనారాయణ శ్రీధరన్ పెద్దిడి చేశారు.

ఇండో-చైనాలో అమెరికా చర్యలపట్ల భారతప్రభుత్వ ఆందోళన

సైనికచర్యలు సమస్యను పరిష్కరించజాలవని లోక్‌సభలో విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 4

ఉత్తర వియత్నాం భూభాగంపైన అమెరికా బాంబులు వేయడాన్ని పునరుద్ధరించడం, పరిస్థితిని మరింతగా విషమింపజేసే చర్య అని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేటి లోక్‌సభలో ఒక సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ అన్నారు.

అమెరికా సైనిక జోక్యంతో కాంబోడియాలోకి దక్షిణ వియత్నాం ప్రభుత్వ దళాలు ప్రవేశించడం, ప్రసంగ ప్రజాభిప్రాయాన్ని అనుసరించి 1968 లో నిలిపివేసిన అమెరికా బాంబుదాడులను ఉత్తర వియత్నాంపైన పునరుద్ధరించడం వలన త్వరితమైన శాంతియుత పరిష్కారానికి దారి తీయదని ఆయన తెలిపారు.

ఇండోచైనా సమస్యలకు సైనిక పరిష్కారంలేదు. సంప్రదింపుల ద్వారా రాజకీయ పరిష్కారం మాత్రమే సాధ్యం అని శ్రీ దినేష్‌సింగ్ ప్రకటించారు.

కాంబోడియాలో అమెరికా జోక్యంపైన ప్రపంచంలోని అనేక దేశాలు వెలిబుచ్చిన ఆందోళనతో భారతీయ గొంతుకను మేళవిస్తూ, కాంబోడియాలో పరిస్థితి మరింతగా విషమిస్తూండడాన్ని కళ్ళారా చూస్తూండటం దాని దారకరమైనదీ ఆందోళనపూరితమైనదీ అని ఆయన అన్నారు.

పర్యవసానం విస్తరింపజేయడం, కాంబోడియా భూభాగంలోకి విదేశీ సైన్యాల చొరబాటువలన యివ్వటికే క్లిష్టంగా వున్న పరిస్థితిని తీవ్రతరం మాత్రమే చేస్తుందని ఆయన తెలిపారు.

విదేశీ జోక్యం వలన పరిస్థితి మరింత గందరగోళంగా మాత్రమే తయారవుతుందని, శాంతియుత పరిష్కారం మరింత క్లిష్టతరమైపోతుందనిలంటూ, భవిష్యత్తులో విదేశీ జోక్యం లేకుండా జాగ్రత్తలు, అన్ని విదేశాల జోక్యాన్ని నిలుపుదల చేయడం కాంబోడియాలో అవసరమై వున్నది అని ఆయన తెలిపారు. విదేశీ ప్రయోజనాలకు కాంబోడియా పోంటరంగం కావడాన్ని అనుమతించ కూడదు అని ఆయన స్పష్టీకరించారు.

తక్షణమే వైదేశ్యాలకు స్వస్తి చెప్పాలని అన్ని వర్గాలకు విజ్ఞప్తి చేస్తూ 1962 జెనీవాసభ ఎదుటకో తిప్పబడిన వర్గాలన్నీ తర్వాత జరపడం ద్వారా శాంతియుత పరిష్కారం కనుగొనవచ్చునని తెలిపారు.

రాజకీయ పరిష్కారానికి దారి తీసేటట్లుగా కాంబోడియా, లావోస్, ఉత్తర, దక్షిణ వియత్నాంల నుంచి అన్ని విదేశీ శక్తులను ఉపసంహరించాలని, యుద్ధ విరమణకు సార్వజనీనమైన త్వరగా ఏర్పాటు గావించాలని, అలా జరిగిన పక్షంలో ఇండోచైనా దేశాల స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారం, సమగ్రత, అలీనతలు పరిరక్షింపబడతాయని ఆయన అన్నారు.

అమెరికా సైనిక జోక్యంతో కాంబోడియాలోకి దక్షిణ వియత్నాం ప్రభుత్వ దళాలు ప్రవేశించడం, ప్రసంగ ప్రజాభిప్రాయాన్ని అనుసరించి 1968 లో నిలిపివేసిన అమెరికా బాంబుదాడులను ఉత్తర వియత్నాంపైన పునరుద్ధరించడం వలన త్వరితమైన శాంతియుత పరిష్కారానికి దారి తీయదని ఆయన తెలిపారు.

అమెరికా సైన్యాల జోక్యంతో కాంబోడియాలోకి దక్షిణ వియత్నాం ప్రభుత్వ సైనికదళాలు ప్రవేశించడంపై శ్రీయుతులు యస్. యం. బెర్జీ (కమ్యూ) ఎ. కె. గోపాలన్ (మార్క్సిస్టు), ఆకున్నారావు జోషి (జనసంఘం), యస్. యన్. ద్వివేది (ప్రజా యస్. పి.), తిరిట్ చాదరి (ఆర్. యస్. పి.) తీసుకవచ్చిన సావధాన తీర్మానంపై చర్చలో అమెరికా జోక్యం చేసుకుంటూ పై విధంగా అన్నారు.

అన్యాయం జరిగిందనే కారణంగానే మాత్రమే కాక, తీవ్ర పరిణామాలతో అసియాకు, మొత్తం ప్రపంచానికే యుద్ధ విస్తరణ జరిగే అవకాశం కారణంగా ఆ పరిణామం వల్ల భారత్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తున్నదని ఆమె అన్నారు.

ఇండోచైనాపై ప్రపంచ ప్రజాభిప్రాయం పరిణంగా తీసుకొన్న చర్యలకు తాజా పరిణామాల వలన నష్టం కలిగిందని ఆమె తెలిపారు.

భారతదేశం తీవ్రతరమైన భావన ఉపయోగించడంతో మాత్రాన, భారతదేశం భావాలు గట్టిగా లేవని అర్థంకాదు. తీవ్రమైన పదజాలం వలన పరిష్కారం సాధ్యం కాదనే భావం తీవ్ర పదజాలాన్ని వినియోగించలేదని ఆమె చెప్పారు.

విదేశీ సైనికదళాలు ఉపసంహరించుకోవాలని, మొత్తం సమస్యను పోరాట రంగం నుంచి శాంతియుత సంప్రతింపుల వైపు మళ్ళించాలని భారత ప్రభుత్వం మాత్రమే కాదనీ ప్రపంచ స్పష్టీకరించారు.

మధ్యలో శ్రీ యం. యల్‌సోంధీ (జనసంఘం) ప్రధానికి అర్థం తగులుతూ జోస్లా నేతృత్వంలో సోవియట్ సైన్యాలు ప్రవేశించినపుడు భారత ప్రభుత్వం యేమి చేసిందని ప్రశ్నించారు.

సోవియట్ చర్యను విమర్శిస్తూ ప్రకటించిన మొదటి వ్యక్తి జాతీనని ఆమె వెంటనే సమాధానమిచ్చారు.

కాంబోడియాలోని ప్రస్తుత పరిస్థితి చాలా తీవ్రంగానున్నది. ఆ పర్యవసానం సంభవించిన వారు, ఆ సమస్యను పోరాటరంగం నుంచి సంప్రదింపుల వేదికకు తీసుకవెళ్ళారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.



జపాన్‌లోని ఎక్స్‌పో 70 లో భారత ప్రదర్శనశాల. ప్రతిరోజు 50 నుండి 60 వేల మంది ప్రేక్షకులు ఈ శాలను దర్శిస్తున్నారు.

బొంబాయి సింధుశాఖ సముద్ర తీరప్రాంతాల్లో డ్రిల్లింగ్

సోవియట్ యంత్రాల్లో ఏలాంటి లోపం లేదు

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 4

బొంబాయి సింధుశాఖలో సముద్రతీర ప్రాంతాలలో, డ్రిల్లింగులో సోవియట్ సాంకేతిక సహకారాన్ని నేటి లోక్‌సభలో ప్రభుత్వం నేడు గట్టిగా సమర్థించింది.

అనుభవంలేని సోవియట్ నిపుణులు పరహా ప్రాతిపదికపై లోప భూయిష్టమైన యంత్రాంగాన్ని అమర్చి నందువలన అక్కడి కార్యక్రమం తిరోగమించిందని కొంతమంది ప్రతిపక్ష సభ్యులు చేసిన ఆరోపణలను ప్రభుత్వం ఖండించింది.

జనసంఘం సభ్యుడు శ్రీ కన్వర్‌లాల్ గుప్తా, మరి ముగ్గురు సభ్యుల స్వల్పకాలిక ప్రశ్నకు పెట్రోలియం, రసాయనాలశాఖ మంత్రి శ్రీ డి. ఆర్. చవాన్ సమాధానమిస్తూ లోప భూయిష్ట యంత్రాంగం వలన గాక డ్రిల్లింగులో లోపం వలన కార్యక్రమం వెనుకకు తగ్గు పట్టిందని చెప్పారు.

డ్రిల్లింగు కార్యక్రమంలో ప్రభుత్వరంగానికి విదేశాలు చేసేందుకు జరిగిన ప్రయత్నాల వలన కార్యక్రమం వెనుకకుగుపట్టిందని కాంగ్రెసు సభ్యులు శ్రీ సీతారాం సరిచేసిన ఆరోపణను మంత్రి తిరస్కరించారు.

నేటికీ కార్యం పరిణంగా రు 5 కోట్లు నష్టం వచ్చిందని ప్రతిపక్ష కాంగ్రెసుసభ్యుడు చేసిన ఆరోపణను కూడ ఆయన తిరస్కరించారు.

1969-70 సం॥, 120 లక్షలు 1970 71 సం॥, 145 లక్షలు మాత్రమే ఆ కార్యక్రమానికి అప్పుపెట్టవలసివస్తుంది వరకో కార్యం వలన ఎంత నష్టం వచ్చిందీ ఇప్పుడు తాను చెప్పలేనని మంత్రి అన్నారు.

సముద్రతీర ప్రాంతాలలో డ్రిల్లింగ్ కార్యక్రమాలను నూనె, సహజవాయువు కమిషన్ నిర్వహిస్తున్నది సోవియట్ సాంకేతిక సహకారాన్ని మాత్రమే అందిస్తున్నది. అందువలన యంత్రాల ఎంపికలో సోవియట్ నిపుణులనుంచి గ్యారంటీని పొందే సమస్యలేదని ఆయన తెలిపారు.

ప్రస్తుతం డ్రిల్లింగు కార్యక్రమంలో ఎదురైన ఇబ్బందిని కనుగొనడానికి భారతీయులం ప్రయత్నించిందని, సమస్యలు పరిష్కరించిన అనుభవజ్ఞులతో నిపుణులతో అలాంటి ఇబ్బందులను తొలగించే స్థితిలో వారుంటారని ఆయన తెలిపారు.

కాంబేసింధుశాఖలో ప్రస్తుతం జరుగు

(మిగతా 2 పేజీలో)

మైసూరు ఉపఎన్నికలో కాంగ్రెసు గెలుపు

బెంగళూరు, మే 4

మైసూరు శాసనసభకు శివాజీనగర్‌నుండి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు తన సీటును తిరిగి గెల్చుకున్నది.

కాంగ్రెసు అభ్యర్థి అయిన శ్రీహమీద్‌షా తన సమీప అభ్యర్థి అయిన శ్రీ ముక్తియార్ అహమ్మద్‌పై నాలుగు వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. శ్రీ అహమ్మద్‌కు డి యం కె, బలపరచింది.

అధికార పక్షమైన సిండికేట్ అభ్యర్థికి కేవలం 2737 ఓట్లు లభించటం విశేషం.

పోలైన ఓట్లు	16981
చెల్లని ఓట్లు	420
హమీద్‌షా (కాంగ్రెస్)	8115
ముక్తియార్ అహ్మద్	8977
వజీర్ అహ్మద్ (సిండికేట్)	2778
శివరామ్ (ఇండిపెండెంట్)	1078
దాసన్కరన్ (")	437
డి. పాల్ (")	133
అహ్మద్ (")	30

ప్రతిపక్షనాయకులకు టెలిగ్రామ్

తెలంగాణా నాయకులచే

హైదరాబాద్ మే 4

"తెలంగాణా ప్రాంత ప్రజల ప్రాణాలను రాష్ట్రప్రభుత్వ పోలీసు రాజ్యమునుండి ప్రజాస్వామ్యపరిరక్షించడానికి" కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ నాయకులు శ్రీయస్. రామప్పదొరెడి తె రామప్పదొరెడి నేడు డిమాండ్ చేశారు.

పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకులకు, రాజ్యసభలోని టి యు యస్. ప్రతినిధి వి వి రాజాకు ఒక టెలిగ్రామ్ పంపిస్తూ యీ డిమాండ్ చేశారు తెలంగాణాసమస్యను పరిష్కారం కనుగొనేందుకు కేంద్రం తగు చర్యలు తీసుకుంటుందని ఆశించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సలహా మీదట తెలంగాణా ప్రజలు ఆందోళనను విరమించారనీ అయితే యీ ఆశ నమ్మి అయిందనీ అందువల్ల తెలంగాణా ప్రజలు తిరిగి శాంతియుత ఆందోళన ప్రారంభించారని అన్నారు.

భారత్ ఉత్సవాలకు భగత్ హాజరు

సైసోర్స్ (జపాన్) మే 4

జపాన్‌లో జరుగుతున్న ప్రపంచ ఎక్స్‌పో.70 ప్రదర్శనలో నేడు 'భారతీయ జాతీయ దినం' ఉత్సవ సందర్భంగా, మనోజ్ఞమైన శాస్త్రీయ, జానపద నృత్యాలు ఏర్పాటు చేయబడ్డాయి. భారత విదేశీ వ్యాపార శాఖ మంత్రి శ్రీ బలిరాంభగత్ ఉత్సవాలకు హాజరయ్యారు. జపాన్‌లో భారతరాయబారి అధికారయుత సన్మానకుగాను శ్రీ భగత్ గత శనివారం టోక్యోకువచ్చారు. జపాన్ వ్యాపార, పరిశ్రమల మంత్రి కేమియూకావా, విదేశాంగమంత్రి కేమి ఆయిచిలను ఆయన కలుసుకుంటారు.

భారత నౌక 'త్రిశూల్' సోహార్బర్ పర్యటనకుగాను వచ్చి, కోచే రేవులో వుంది.

ఆ నౌకలోని నౌకాదళం బ్యాండ్‌తో నేటి భారత జాతీయదినం ఉత్సవాలు ఎక్స్‌పోలో ప్రారంభమైనాయి.

ఆ తరువాత షెహనాయి వాద్యవిపుణుడు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ బృందంచే సంగీతకచేరి జరిగింది.

బ్రిటిష్ సంయుక్తపాణి గాహిబృందంచే శాస్త్రీయ నృత్య ప్రదర్శన, ఆ తరువాత 20 మంది భారత శ్రీ పురుష కళాకారులు పాల్గొన్న జానపద బృంద నృత్య సంగీత ప్రదర్శనలు జరిగాయి.

ప్రదర్శనశాల విశేషాలు

ఎక్స్‌పోలో పాల్గొంటున్న అన్ని దేశాలు ఒక్కొక్కరోజున తమ తమ జాతీయ దినాలు జరుపుకుంటున్నాయి. జపాన్‌లో దేశమంతటా మే మొదటి వారాన్ని 'జపాన్ స్వర్ణవారోత్సవ

(మిగతా 5 వ పేజీలో)

ఉష్ణోగ్రత

విజయవాడ, మే. 4

విజయవాడలో ఈ రోజు మధ్యాహ్నం 3-30 గంటలకు రికార్డయిన అత్యధిక ఉష్ణోగ్రత 105.8° ఫారన్ హీట్ వుంది.

మాలవీయా కమిటీ సిఫార్సుల అమలు

న్యూఢిల్లీ మే 4

లఘు పరిశ్రమలకు సంబంధించి మాలవీయా కమిటీ చేసిన సిఫార్సులలో అత్యధిక భాగాన్ని ప్రభుత్వం అమోదించింది.

ఈ సిఫార్సులు అమలులో వున్నాయి.

ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ధర్మవీర్ యీ రోజు రాజ్యసభలో చెప్పారు.

కమిటీ మిగతా సిఫార్సులపై ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకొంటుందని అన్నారు.

అంతకు ముందు సభ్యులు ప్రసంగిస్తూ యీ సిఫార్సుల అమలులో జాప్యం జరుగుతున్నదని అన్నారు.

ఆర్. టి. సి. సమ్మె

కాలం వేతనాలు

ఛైర్మన్‌తో శ్రీ గౌడ్ చర్చలు

హైదరాబాద్, మే 4

ఆర్. టి. సి ఉద్యోగుల సమ్మె సందర్భంగా 11 రోజులకు వేతనాలు ఇచ్చే విషయమై చర్చించేందుకు (ఎ పి ఎస్. ఆర్. టి సి. ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్ నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం సి. ఎస్. ఆర్.టి.సి. అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. అయ్యంగార్‌ను కలుసుకున్నది.

11 రోజుల సమ్మె కాలాన్ని సెలవులుగా సర్దుబాటుచేసి వేతనాలు ఇవ్వడానికి కార్పొరేషన్ అంగీకరించిందని శ్రీ అయ్యంగార్ తెలిపారు. ఈ విషయమై వివరాలు ఇంకా రూపొందిస్తున్నారు.

మందుల ఉత్పత్తిదార్లకు త్రిగుణసేన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 4

తగ్గించిన మందుల ధరలను ప్రకటించిన విధంగా అమలుపరచని పక్షంలో మందుల పరిశ్రమను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనగల్గదని పెట్రోలియం, రసాయనాలశాఖ మంత్రి శ్రీ త్రిగుణసేన్ నేడు రాజ్యసభలో చెప్పారు. కంట్రోలు ఆర్డరును యీ వారంలోగా ప్రభుత్వం జారీచేయగలదన్నారు.

ప్రజావసర మందులను కొరత ఏర్పడితే, విదేశాల నుండి ఆ మందులను దిగుమతిచేసుకొని ప్రజలకందజేయుటకు ప్రభుత్వం వెనుకాడదని శ్రీ సేన్ హామీ యిచ్చారు.

"మందుల ధరలను తగ్గించే విషయమై ప్రభుత్వానికి, మందుల ఉత్పత్తి దారులకు ఒక ఒడంబడిక జరిగింది. యీ ఒడంబడిక

(మిగతా 2 వ పేజీలో)

వాతావరణం

మద్రాసు, మే 4

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం విశాఖపట్నానికి తూర్పు ఆగ్నేయంగా 820 కిలోమీటర్ల దూరంలో వున్నది

దీనివల్ల కోస్తాజిల్లాలలో భారీవర్షాలు లేక పోయినప్పటికీ ఈదురుగాలులు వీచే అవకాశం గలదని మద్రాసు వాతావరణ పరిశోధన కేంద్రం తెలియజేస్తున్నది.

ప్రధాని విచారం

న్యూఢిల్లీ మే 4

కాంబోడియాలో పరిణామం మరియు నల్లప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేటి లోక్‌సభలో తన తీవ్ర విచారాన్ని వ్యక్తంచేశారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం వైఫల్యం

చెన్నారెడ్డి నివేదన

హైదరాబాద్, మే 4

ప్రత్యేకతెలంగాణా రాష్ట్రంకొరకు ప్రజాసమితి చేసిన చివరిది, నిర్ణయాత్మకమైన ఉద్యమం దాదాపు వైఫల్యం చెందినదని ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ యం. చెన్నారెడ్డి నేడిక్కడ అంగీకరించారు.

జైలునుండి విడుదలయిన పిదప పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ విషయాన్ని చెప్పారు. నిత్యహత్యలలోని యిబ్బందులు, పోలీసుల దమననీతి, వ్యక్తిగత విషయాల వలన ఉద్యమం విఫలమయినదని ఆయన సమర్థించుకున్నారు.

పోలీసుల దమననీతిని గూర్చి ఆయన తీవ్రంగా ఆరోపించారు.

మే 10 నుండి తెలంగాణా జిల్లాలలో 6 నెలలలో ఏరాపారిదీక్ష కేంద్రాలు పట్టణంలో ప్రజాస్వామికీయ సత్యాగ్రహం ప్రారంభింపబడుతుందని ఆయన చెప్పారు.

తమను నిర్బంధ జైలులో వుంచారని శ్రీ చెన్నారెడ్డి తాయకత్వాన కలసత్యాగ్రహులు ఎక్కారు జైలులో వుంచారన్నారు. ఇది చివరతో గూడిన చర్యలని అన్నారు.

జంట నగరాలలో నిషేధాజ్ఞలు

హైదరాబాద్, మే 4

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో అనుమతి లేకుండా జంట నగరాల పోలీసు కమిషనర్ నిషేధించారు.

ఈ నిషేధపు ఉత్తర్వులు నిన్నటినుండి మే 15 తేదీవరకు అమలులో వుంటాయి.

హితేంద్రదేశాయ్ మెజారిటీని రుజువు చేసుకోవాలి

అహమ్మదాబాద్, మే 4

జనతాసభను వెంటనే సమావేశపరచి తన మెజారిటీని రుజువు చేసుకోవాలనీనని అధికారం లోగల సిండికేట్ పార్టీ నాయకుడు శ్రీ హితేంద్ర దేశాయ్, గుజరాత్ జనతాసభ యావత్తు ప్రతిపక్షం నేడు డిమాండ్ చేసింది.

జనతాసభ ప్రతిపక్ష నాయకులందరూ ఒక సంయుక్త ప్రకటనను చేస్తూ జనతాసభను వెంటనే సమావేశపరచి అధికార పార్టీ తమ మెజారిటీని రుజువు చేసుకొని ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రతిపక్షంవారి సవాలును ఎదుర్కొనుటకు ప్రభుత్వానికి ధైర్యంలేదని వారు అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ జైదేవ్‌సిన్హాజీ నివాసంవద్ద ప్రతిపక్ష నాయకులందరూ యీ రోజు దాదాపు రెండు గంటలపాటు చర్చలు జరిపారు.

జనతాసభను వెంటనే సమావేశపరచాలని స్పీకర్‌ను తాము కోరగలమని శ్రీ జైదేవ్‌సిన్హాజీ చెప్పారు.

ట్రాక్టర్లలో స్వయం సమృద్ధి

పంచవర్ష ప్రణాళిక ప్రారంభానికి సాధించగలమని మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 4

ఐదవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభానికి (1974-75) భారత దేశం ట్రాక్టర్ల విషయంలో స్వయం సమృద్ధిని సాధించగలదని పారిశ్రామికాభివృద్ధి మంత్రి ఫకృద్దీన్ ఆలీ అహమ్మద్ నేడు రాజ్యసభలో చెప్పారు.

కె. పి. యూనస్ (ఎన్నికల ఆయన తమ ప్రశ్నలు చేయడం ప్రారంభించారు.

సింజార్ (సంజాత్) సింహెచ్. యం టి. లిమిటెడ్ మిగతా ఉత్పత్తి శక్తిని దుర్గాపూర్ మైనింగ్, అల్లైడ్ మేషనరీ కార్పొరేషన్ లిమిటెడ్ మిగతా ఉత్పత్తి శక్తిని విస్తరించి సంవత్సరానికి 20 హెచ్. పి. గల 12000 ట్రాక్టర్లను తయారు చేయడానికి ప్రభుత్వం యిటీవలనే ఒక నిర్ణయాన్ని అమోదించిందని చెప్పారు.

తక్షణ ప్రణాళిక వివరపరకు 90000 ట్రాక్టర్లు, 80000 మరమనాగళ్ళు, 381710 వ్యవసాయ పనిముట్లు పాలిత అవసరం అవుతాయనీ మంత్రి చెప్పారు.

నాలుగు కాళ్ళ కోడిపిల్ల

హైదరాబాద్, మే 4

నల్గొండ జిల్లా రామన్నపేట కాళ్ళ పొరంలో ఏప్రిల్ 30 న నాలుగు కాళ్ళు, నాలుగు రెక్కలు, మూడు కళ్ళు వున్న కోడిపిల్ల పుట్టింది

దీనిని రామన్నపేట పశువైద్యశాల మ్యూజియంలో వుంచారు.

వెటర్నరీ అసిస్టెంటు సర్జన్ డాక్టర్ జగన్ మోహన్‌రావు పర్యవేక్షణలో యిది పెరుగుతున్నది.

ఎన్నికల పొత్తు

సంజీవరెడ్డి వివరణ

భువనేశ్వర్, మే 4

కోటీశ్వరులైన ప్రతి శ్రీ పురుషుడు, తన స్వార్థ ప్రయోజనాలు సాధించుకోడానికి పార్టీలు ఏర్పాటు చేసుకొంటే హింసాయుత, విచ్ఛిన్నకర శక్తులు బలపడతాయని సిండికేటు నాయకుడు శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడన్నారు.

ఒరిస్సా సిండికేటు నిర్మాణానికి సంబంధించి రెండు రోజులపాటు చర్చలు జరిపిన అనంతరం ఆయన పత్రికలవారితో మాట్లాడారు.

ప్రజాతంత్ర సూత్రాలను విశ్వసించే యితర పార్టీలలో ఎన్నికల సర్దుబాటు చేసే విషయం అఖిలభారత స్థాయిలో ఆయా పార్టీ పరిశీలిస్తుందని అన్నారు.

కనబడుటలేదు

దాట్ల రామకృష్ణంరాజు. వయస్సు 13 సంవత్సరాలు నల్లగా ఉంటాడు ఎత్తు 4½ అడుగులు పొట్టమీద పెద్ద పుట్టుమచ్చ (లైటుగా) ఉన్నది ఆచూకీ తెలిసినవారికి తగినబహుమతి ఇవ్వబడును

మీ తల్లి దాట్ల విచారంలో ఉన్నది ఎక్కడఉన్నా వెంట నేతిరిగి రావలసిందిగా కోరుతున్నాను.

దాట్ల భాస్కరరాజు
పెనుమంట్ర
తణుకు తాలూకా, వ.గో. జిల్లా.

విశాలాంధ్ర
(రాజకీయ వారపత్రిక)
మే 7వ తేదీ సంచిక విశేషాలు

—పార్టీ నిర్మాణ పరిస్థితి — లెనిన్ శిక్షణ శిబిరంలో చర్చపై కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ముగింపు ప్రసంగం.
—మార్క్సిస్టుపార్టీ పచ్చిలపకాళవాద పాపఫలమే నక్సల్‌బరీవాదం
—విద్యార్థుల లేత మనస్సులను చిత్రవధ చేస్తున్న నేటి పరీక్ష విధానం
—అమెరికా దురాక్రమణ రాజకీయ వికటాట్టహాసానికి వెనుకగల ఆర్థిక హేతువులు.
—ప్రపంచ సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించండి — ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య పిలుపు.
—గిరిజనులపై సాగుతున్న దోపిడీ — ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సభ హెచ్చరిక.
—బంజరు పోరాట యోధుల అనుభవాలు—సచిత్ర సమీక్ష.
—ఆంధ్రప్రదేశ్‌లో లఘు పరిశ్రమలు—కొన్ని సమస్యలు.
—కార్మిక ప్రయోజనాలను దెబ్బగొట్టే ఆంధ్ర ప్రభుత్వ పారిశ్రామిక సంబంధాల బిల్లు.
—జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలు, వ్యాఖ్యలు – విచారణలు, నిప్పు రవ్వలు, ముఖాముఖి వగైరా.

కాంబోడియాలో తీవ్ర పోరాటం

మెకాంగ్ తూర్పుప్రాంతంపై విముక్తిదళాల అజమాయిషీ

నాంఫెన్, మే 4

కాంబోడియా రాజధాని నాంఫెన్‌నుండి స్వీరియాంగ్ రాష్ట్రానికి, పారట్‌బీకరు, సైగాన్‌కు వెళ్ళే రవాణాలో మెకాంగ్ నదిపైనున్న పడవ వంతెనను విముక్తి దళాలు స్వాధీనం చేసుకున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

మెకాంగ్ నదికి తూర్పున వున్న కాంబోడియా అంతా విముక్తి దళాల ఆధీనంలో వున్నట్లు కనిపిస్తున్నదని రాయిటర్ వార్తా సంస్థ తెలుపుతున్నది.

అమెరికన్ విమానాల సహాయంతో దక్షిణ వియత్నాం, కాంబోడియా, లావోస్ లలో ఎదురుదెబ్బలు తిన్నారన్న వాస్తవాన్ని వెల్లడిస్తున్నారని పేర్కొన్నది

వియత్నాం, లావోస్‌లలో యుద్ధాన్ని పొడిగించడం ద్వారా నిక్సన్ ప్రభుత్వం తీవ్రంగా నష్టపోయింది. ఇప్పుడు కాంబోడియాలోకి విస్తరింపజేయడం ద్వారా తన సమాధికి మరో అడుగు వేసింది అని నాన్‌దాన్ విమర్శించింది.

దక్షిణ వియత్నాం, కాంబోడియా, లావోస్ ప్రజలు ఒక ఐక్య సంఘటనను ఏర్పాటు చేయబోతున్నారని, ఆ ఐక్యసంఘపు అతి త్వరలోనే సామూహిక దాడులకి, దాని ఇండ్లకూ సమాధి కట్టబోతున్నదని పదవీచ్యుతులైన కాంబోడియా రాజు సిహనౌక్ చెప్పారు.

కాంబోడియాలో అమెరికా దళ్ళ ఆహంకారానికి, నిగ్గులేమికి, వంచనకూ, పాశవిక ప్రవృత్తికి నిదర్శనమని సిహనౌక్ అభివర్ణించారు.

నామ్‌పెన్ ప్రభుత్వంతో పోరాడే కాంబోడియా గెరిల్లాలతో సహకరించవలసిందిగా ఆయన నాలుగు రోజుల క్రిందట వలు దేశాలకు విజ్ఞప్తి చేశారు. మార్చిలో పదవీచ్యుతులైన వెంటనే, సిహనౌక్ పెకింగ్‌కు గన్నెళ్ళి అక్కడ ఉత్తర వియత్నాం, వియట్‌కాంగ్, పాథెట్‌లావో నాయకులతో చర్చలు జరిపారు.

అమెరికా వ్యతిరేక పోరాటంలో, సిహనౌక్‌తో తాము అన్ని విధాల సహకరిస్తామని ఆ నాయకులు ప్రకటించారు.

"అమెరికాకు సమాధి కడతాం"

సిహనౌక్ ప్రకటన

హాంగ్‌కాంగ్, మే 4

ఇండోచైనాలోని వామపక్ష శక్తుల ఐక్యత, అమెరికాను, అమెరికాయేతరులను సమాధి కడుతుందని పదవీచ్యుతులైన కాంబోడియా రాజు సిహనౌక్ ప్రకటించారని పెకింగ్ రేడియో ప్రసారంద్వారా తెలిసింది.

నిక్సన్ అమెరికా సైన్యాలను కాంబోడియాలోకి పంపడం పూర్తిగా అసందర్భమైన చర్య అని సిహనౌక్ తన రెండవ ప్రకటనలో పేర్కొన్నారు.

కాంబోడియాలో అమెరికా సైన్యాల జోక్యం విషయమై సిహనౌక్ గత మూడు రోజులుగా రెండు ప్రకటనలు విడుదల చేశారు.

కాంబోడియాలోని ప్రస్తుత ప్రభుత్వాన్ని కూలదోసి ఏకైక ఉద్దేశంతోనే అమెరికా సైనిక జోక్యం చేసుకుంటున్నదని ఆయన మే 2 వ తేదీన చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

అమెరికాకు వ్యతిరేకంగా, వియత్నాం, కాంబోడియా, లావోస్ ప్రజలు ఒక ఐక్య సంఘటనను ఏర్పాటు చేయబోతున్నారని, ఆ ఐక్యసంఘపు అతి త్వరలోనే సామూహిక దాడులకి, దాని ఇండ్లకూ సమాధి కట్టబోతున్నదని పదవీచ్యుతులైన కాంబోడియా రాజు సిహనౌక్ చెప్పారు.

కాంబోడియాలో అమెరికా దళ్ళ అహంకారానికి, నిగ్గులేమికి, వంచనకూ, పాశవిక ప్రవృత్తికి నిదర్శనమని సిహనౌక్ అభివర్ణించారు.

నామ్‌పెన్ ప్రభుత్వంతో పోరాడే కాంబోడియా గెరిల్లాలతో సహకరించవలసిందిగా ఆయన నాలుగు రోజుల క్రిందట వలు దేశాలకు విజ్ఞప్తి చేశారు. మార్చిలో పదవీచ్యుతులైన వెంటనే, సిహనౌక్ పెకింగ్‌కు గన్నెళ్ళి అక్కడ ఉత్తర వియత్నాం, వియట్‌కాంగ్, పాథెట్‌లావో నాయకులతో చర్చలు జరిపారు.

అమెరికా వ్యతిరేక పోరాటంలో, సిహనౌక్‌తో తాము అన్ని విధాల సహకరిస్తామని ఆ నాయకులు ప్రకటించారు.

అమెరికా యుద్ధోన్మాదం; హనోయ్ రేడియో ఖండన

హాంగ్‌కాంగ్, మే 4

కాంబోడియాలో అమెరికా సైన్యంపై హనోయ్ దాడిచేస్తే, ఉత్తర వియత్నాంలో అమెరికా బాంబులు కురిస్తుందని, అమెరికా చేసిన బెదిరింపును "యుద్ధోన్మాద ప్రేలాపన"గా హనోయ్ రేడియో అభివర్ణించింది.

నిన్న ఒక వ్యక్తిగత సమావేశంలో అమెరికా రక్షణ మంత్రి మెల్విన్‌లియార్డ్ పై విధంగా బెదిరించారనీ, ఆ బెదిరింపు సామ్రాజ్యవాదం యొక్క క్రూరమైన స్వభావాన్నీ, మొండివైఖరిని ప్రతిబింబిస్తున్నదనీ హనోయ్ రేడియో విమర్శించింది.

అమెరికా సామ్రాజ్య వాదులు చాలకాలం నుంచి దక్షిణ వియత్నాంలోనూ, లావోస్‌లోనూ తమ యుద్ధవర్యలను కొనసాగిస్తున్నారని, ఇప్పుడు ఆ యుద్ధ కార్యకలాపాలను కాంబోడియా వైపు మళ్ళించారని హనోయ్ రేడియో అమెరికా విధానాన్ని అభివర్ణించింది.

అమెరికా సామ్రాజ్యం 1965 నుంచి 68 వరకూ వైమానిక, నౌకా శక్తులతోనూ ఉత్తర వియత్నాంపై దాడులు చేసినప్పటికీ, వారు ఘోరపరాజయాన్ని పొందారనీ, వారిప్పుడు మళ్ళీ ఇండోచైనాలో అగడితో అటలాడాలనుకుంటే, వారికి మళ్ళీ పరాజయం తప్పదనీ హనోయ్ రేడియో హెచ్చరించింది.

అమెరికా పగటి కలలు

వాషింగ్టన్, మే 4

కాంబోడియాలోని స్థావరాలపై గనుక కమ్యూనిస్టులు కోల్పోయినట్లయితే దక్షిణ వియత్నాంలో యుద్ధ స్వభావమే మారిపోతుందని అమెరికా రక్షణమంత్రి మెల్విన్‌లియార్డ్ చెప్పారు.

"కాంబోడియాలో స్థావరాలు లేకుండా ప్రస్తుతం పోరాడుతున్న రీతిగా హనోయ్ పోరాడకూడదని "అమెరికా న్యూస్ అండ్ వర్ల్డు రిపోర్టు"కి ఇచ్చిన ఇంటర్వ్యూలో అధికారప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన అన్నారు.

కమ్యూనిస్టు సేనలు నష్టపడకుండా కాపాడుకొనేందుకు కాంబోడియాలోని స్థావరాలు గత రెండు సంవత్సరాలుగా బాగా ఉపకరించాయని లియార్డు అన్నారు.

వియత్నాంలో కమ్యూనిస్టు సేనలు బాగా దెబ్బతినే సమయంలో వాటికు కాంబోడియాలోని స్థావరాలకు రప్పించి విశ్రాంతి తీసుకొనేటట్లు. ఆయుధ సరఫరాలు స్వీకరించేటటువంటివి. తిరిగి వియత్నాంలోనికి పంపుతున్నారని ఆరోపించారు.

కాంబోడియాలోనికి అమెరికా, దాని మిత్రదేశాల సేనల ప్రవేశంతక్షణం దండయాత్రతో సమానం కాదని, దక్షిణ వియత్నాంలో ఉత్పన్నమైన పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఆత్మరక్షణ చర్యగా ఇది జరిగిందని ఎలిప్సిన్స్ అధ్యక్షుడు మార్కోస్ నిన్న ఇక్కడ చెప్పారు.

దేశభక్తి సేనల విజృంభణ

న్యూఢిల్లీ, మే 3

కాంబోడియాలోకి ప్రవేశించిన అమెరికా, దక్షిణ వియత్నాం సేనలపై దేశభక్తి సేనలు విజృంభించి తొలిదాడి జరిపినట్లు ఆస్ట్రేలియా రేడియో ప్రకటించింది

భారీ మోర్టార్లతో దేశభక్తి సేనలు అమెరికా స్థావరంపై దాడులు జరిపినట్లు సైగాన్‌లోని అమెరికా సైనిక ప్రతినిధి తెలియజేశారు ఈ దాడిలో 8 మంది అమెరికా సైనికులు మృతి చెందారు.

అమెరికా ప్రగల్భాలు

కాంబోడియాలో ప్రవేశించిన తమ సేనలు 1084 మంది శత్రు సైనికులను తుంచివేసినట్లు అమెరికా ప్రతినిధి తెలియజేశారు. ఈ రోజు ప్రాతి వరకు 242మంది శత్రు సైనికులను పట్టుకొన్నట్లు కూడ ఆ ప్రతినిధి తెలియజేశారు.

ఈ దాడులలో అమెరికా సైనికులు 41 తుపాకులను మాత్రమే స్వాధీన పరచుకున్నారు.

పెద్ద ఎత్తున దాడులు జరిపి శత్రువులను దాల్చి మందిని తుంచినట్లు పేర్కొంటున్న అమెరికా సైనిక ప్రతినిధి 41 తుపాకులకన్న ఎక్కువ తుపాకులను స్వాధీన పరచుకోవడంలో ఎందుకు తమ సైనికులు విఫలమయ్యారో తెలియచేయలేదు.

కాంబోడియాకు 15 మైళ్ళలో వియత్నాం విమానాలు నాపాం బాంబులను వేశాయి.

మూడవరోజు నేడు అమెరికా పెద్దఎత్తున దాడులు జరిపినప్పటికీ, కమ్యూనిస్టుప్రదేశాలకాల్యాలయాన్ని కనుగొనటంలో విఫలమయింది.

సిడ్నీలో ప్రదర్శనలు

సిడ్నీ, మే 3

వియత్నాం, కాంబోడియాలో అమెరికా చర్యలకు నిరసన తెలియచేస్తూ సిడ్నీ, మెల్బోర్నులలోని అమెరికా కాన్సులేట్ కార్యాలయంముందు నేడు ప్రదర్శనలు జరిగాయి.

సిడ్నీలో దాదాపు 100 మంది పోలీసులను ఛేదించి నగర ప్రధాన వీధులలో ప్రదర్శన జరిగాయి. ప్లెకార్డులను ధరించిన ప్రదర్శనలు ప్రతి కూడలిలో సమావేశాలు ఏర్పాటుచేసి, అమెరికా చర్యలను ఖండించారు

మెల్బోర్నులో దాదాపు 800 మంది యూనివర్సిటీవిద్యార్థులు అమెరికా కాన్సులేట్ కార్యాలయంముందు ప్రదర్శన చేశారు.

ఈ ప్రదర్శనలో 300 మంది విద్యార్థులతో ఇతర ప్రజలుకూడా పాల్గొన్నారు.

టోక్యో ఖండన

టోక్యో, మే 3

కాంబోడియాలోకి అమెరికా సైన్యాల ప్రవేశంపట్ల యుగోస్లావియా అధ్యక్షుడు టిటో నేడు ఖండించారు.

పేరు దేశాన్ని దూర ప్రాంతంలోని మిలటరీ కూటములు ఆక్రమించుకుంటున్నాయని టిటో వర్ణించారు.

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నిర్ణయంపై మొదటిసారిగా యుగోస్లావియా అధికారపత్రికలో వ్యాఖ్యానాన్నియిస్తూ మిలటరీ కూటములలోకి తన దేశంలాగబడకుండా వుండేందుకు, అధికారంనుండి తొలగింపబడినకాంబోడియా నాయకుడు ప్రిన్స్‌సిహనౌక్ చేయతగినంత చేశారని టిటో పేర్కొన్నారు.

అయితే ప్రతి ఒకటి సిహనౌక్ పైనే ఆధారపడిలేదు. అమెరికా దళాలను మానవజాతి వ్యతిరేకించాలి అని టిటో అన్నారు.

ఇండోనేషియా ప్రతిపాదనకు బర్మా తిరస్కృతి

కాంబోడియా సమస్యపై మే 16, 17 తేదీలలో జరిగే ఆసియాదేశాల సమావేశానికి బర్మా హాజరుకావడం అధికారయుతంగా నేడు రంగూన్‌లో ప్రకటించారు.

కాంబోడియా సమస్యను తర్చించేందుకు ఇండోనేషియా 20 ఆసియాదేశాలసమావేశం జరగాలని ప్రతిపాదించింది.

బర్మా తిరస్కారాన్ని ఇండోనేషియా ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని సైనిక ప్రతినిధి తెలియజేశారు.

నైవేలీ కార్మికసమ్మె పరిష్కారయత్నాలు

మద్రాసు మే 4

కార్మిక సమ్మె సర్వత్ర సాధారణంగా మే 2 వ తేదీ నుండి దక్షిణ అర్కాటులోని నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ గనులలో పూర్తిగా స్తంభించిపోయింది.

ప్రస్తుతం పని నిలిచిపోయిన యూనిట్లలో తమిళనాడుకు 40 శాతం విద్యుత్తు సరఫరాచేసే 600మెగావాట్ల థర్మల్ స్టేషన్ వుంది. పొద్దున 6 గంటలకు సరఫరా ఆగిపోయింది. పెద పరిశ్రమల ఉత్పత్తిని ఇది బాగా దెబ్బతీయగలదని ఇక్కడి వాళ్ళు ఆందోళన చెందుతున్నారు.

ఎలక్ట్రిసిటీ బోర్డులో 16 500 మంది. కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర లేబర్ కమిషనర్, మానేజ్‌మెంటు కార్మిక ప్రతినిధులను సంధానంలోకి పిలిచారని ఒక వార్త.

నైవేలి ఫ్యుజ్జంలో పరిస్థితి అదుపులోనే ఉన్నదని ఉన్నత పోలీసు అధికార్ల కథనం.

బోయినపాలం ఇక్కడ పోలీసులు అనేక సార్లులాఠీఛార్జీ, రెండుసార్లు తుపాకి కాల్పులు చేసిన సంగతి పాఠకులకు విదితమే

రాష్ట్ర విద్యుత్తు కి బోర్డు నుండి 50 55 శాతం హైటెన్షన్ ఎనర్ సుమారు 1.5 పెద్ద పరిశ్రమలకు ఈనాటి పాలు నిష్టం కలిగిస్తుంది.

రైల్వే ఆదాయం పెరుగుదల

న్యూఢిల్లీ, మే 3

రైల్వే టిక్కెట్ల అమ్మకంవలన రైల్వే ఆదాయం పెరిగింది. టిక్కెట్టు లేకుండా ప్రయాణంచేసారికి ఎక్కువ పెనాల్టీలు విధించే పద్ధతిని ప్రవేశపెట్టిన 1969 జూన్ నుండి 3 నెలలో టిక్కెట్ల అమ్మకం 12 కోట్లు పెరిగింది.

టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసే వారిని కనుగొనేసంఖ్యా 72 శాతంకు తగ్గింది. 1969 జూన్ నుండి 3 మాసాలలో అక్రమంగా ప్రయాణం చేస్తున్న 18 లక్షల కేసులను కనుగొన్నారు. 1968-69 సంవత్సరంలో టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేస్తున్నందుకు 68 లక్షల మందిని పట్టుకొన్నారు.

టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసే వారిపై ఎక్కువ పెనాల్టి విధించడంతోనూ, ఈ చెడ్డ పద్ధతికి వ్యతిరేకంగా అన్ని రైల్వేలలో బాగా ప్రచారం జరిగింది.

టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేయటానికి వ్యతిరేకంగా జరిగిన ప్రచారంలో గ్రామ పెద్దలు, బాయ్‌స్కౌట్లు, విద్యార్థులు, వాలంటీర్ సేవను సంస్థల సహకారాన్ని వినియోగించుకున్నారు.

రైల్వేలనిర్వహణలో కార్మికులకు స్థానం

పథకంరూపొందిస్తున్నట్లు శ్రీ నందా వెల్లడి

న్యూఢిల్లీ, మే 4

రైల్వేల పాలనా నిర్వహణలో కార్మికులు పాల్గొనేటట్లు చేసే పద్ధతిని క్రమేపీ సాధించడానికి ఒక కొత్త పథకాన్ని రూపొందిస్తున్నామని రైల్వేశాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

రైల్వేబోర్డులో కార్మికుల ప్రతినిధులకు స్థానమివ్వనంత మాత్రాననే, ఆశించే లక్ష్యం నెరవేరబోదని ఆయన యోచిస్తున్నట్లు, ఆంధ్ర కేశరి ప్రశ్నకు సమాధానంగా రైల్వే మంత్రి చెప్పారు.

రైల్వే పరిపాలనా వ్యవహారాలలో కార్మికుల ప్రతినిధులకు స్థానం ఇవ్వాలని తాము గతంలో పెక్కు పర్యాయాలు పేర్కొన్నామనీ, అయితే అందుకు సంబంధించిన సమగ్ర పథకాన్ని ప్రస్తుతం రూపొందిస్తున్నామని శ్రీ నందా ప్రకటించారు.

కార్మిక సమస్యలను పరిష్కరించే నిమిత్తం కార్మిక సంఘం నాయకులనుకూడా రైల్వే బోర్డులో చేర్చుకుంటూనా అని అంతకు ముందు శ్రీ ఎ. డి. మణి ప్రశ్నించారు.

కార్మికసంఘం ప్రతినిధుల సహాయకారా అనూ, సలహాలను మేము విలువైనవిగానే భావిస్తాం. అయితే కార్మికసంఘం నాయకులను రైల్వే బోర్డులో చేర్చుకోవడం ప్రస్తుతానికి ఆశాస్యమని తాము భావిస్తున్నామని రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ రోహన్‌లాల్ చతుర్వేది సమాధానమిచ్చారు.

రైల్వే బోర్డును స్వయం ప్రతిపత్తిగల సంస్థగా మార్చడానికి ప్రభుత్వం అభిప్రాయపడలేదని కూడా ఆయన పేర్కొన్నారు.

రైల్వేబోర్డు కార్యకలాపాలు విషయమై కొన్ని సమస్యలు వచ్చినట్లు దృష్టాన్తాలు లేవు. రైల్వే బోర్డు నిర్మాణ విషయమై పునః పరిశీలించడం జరుగుతుందని శ్రీ చతుర్వేది. పర్యటన యాత్రల ప్రశ్నకు సమాధానంగా తెలియచేశారు.

రైల్వేబోర్డు స్వయం, స్వతంత్రతను పునర్వ్యవస్థీకరించే పక్షంలో తాము పర్యటన పథకాలను, సూచనలను కూడా పరిశీలనలోకి తీసుకుంటామని శ్రీ చతుర్వేది చెప్పారు.

రైల్వేబోర్డు, రైల్వే మంత్రిత్వశాఖకు ఉన్న పరస్పర సంబంధాన్ని గురించి అడిగిన ప్రశ్నకుసమాధానం చెబుతూ, రైల్వేబోర్డు ప్రభుత్వంగా 1905 లో స్థాపింపబడినదనీ, అది అప్పటినుంచి రైల్వేల యాజమాన్యం, సాంకేతిక విషయాలను పరిశీలించే సంస్థగా వుండుతున్నదని రైల్వేల డిప్యూటీమంత్రి సమాధానమిచ్చారు.

రైల్వేల డైనందిన కార్యకలాపాలపై రైల్వేబోర్డుకు అధికారం ఉన్నమాట నిజమే అయినా, రైల్వే విధానాలను మాత్రం రైల్వే మంత్రిత్వ శాఖయే రూపొందిస్తున్నదని శ్రీ చతుర్వేది పేర్కొన్నారు.

త్రిగుణసేన్‌హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

ప్రకారం మందుల ధరలను తగ్గించుటలో ఉత్పత్తిదారులు ఏదైనా మోసం చేయదలచితే ప్రభుత్వంసహించదు. వాళ్ళ అటలను ప్రభుత్వం కట్టిస్తుంది. అవసరమైతే మందుల పరిశ్రమను ప్రభుత్వం స్వాధీనంచేసుకుంటుంది" అని శ్రీత్రిగుణసేన్ అన్నారు.

మందుల ధరలను తగ్గించి వాటిధరలను నిర్ణయించుటపైన, దానిపై మందులపరిశ్రమ ప్రతికార్యపైపడిన వార్తలపై రాజ్యసభలో మేము సామాన్య తీర్మానం ప్రవేశపెట్టబడింది. దానిపైజరిగినచర్చకు సమాధానమిస్తూఆయనీ విషయాన్ని చెప్పారు.

నిర్ణయించబడిన ధరలకే మందులమ్మ బడేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదని శ్రీ సేన్ అన్నారు. ఎలాంటి లొసుగులు లేకుండా ఒడంబడిక తయారుచేయబడిందని ఎవరూ దీనిని ఉల్లంఘించరని ఆయన అన్నారు.

ధర్మ పద్ధతిలో శ్రీయం. కె మెహతా (స్వతంత్రపార్టీ) పాల్గొంటూ మందుల పరిశ్రమను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విషయమై ప్రశ్నించారు.

శ్రీత్రిగుణసేన్ జవాబు చెప్పుతూ నిర్దిష్ట ఉత్పాదక శక్తి కనుగుణంగా మందులను యథేచ్ఛగా ఉత్పత్తి చేయని పక్షంలో అత్యవసరమైన మందులు సరిగా లభించవన్నారు. మందుల ఉత్పత్తిదారులు ఈ విధంగా చేస్తారని తాను ఆశిస్తున్నానన్నారు. అయితే ఉత్పత్తిదారుల గనుక యీ విధముగా చేస్తే ప్రభుత్వం మౌనం వహించి కేవలం ప్రేక్షకులిలా వుండకుండ మందుల పరిశ్రమను స్వాధీనం చేసుకోగలదని ఆయన వృత్తం చేశారు.

రాష్ట్రపతి ఎన్నిక విచారణలో శ్రీ మాలిక్ వాదన

న్యూఢిల్లీ, మే 4

గత సంవత్సరం రాష్ట్రపతి ఎన్నికలో సంజీవరెడ్డిపై ప్రచురించిన కరపత్రం ప్రచురణపూ ఎంపికాకపోకకు కారకులు డిప్యూటీ న్యాయవాది మంత్రి యూసుఫ్ అలీం, యంగ్ బర్క్సు సభ్యులేనని పిటిషనర్ తరపున న్యాయవాది శ్రీ మాలిక్ నేడు మన్ కోర్టులో తమ వాదనను ప్రారంభిస్తూ చెప్పారు.

రిటర్నింగ్ అధికారి శ్రీయుతులు యూసుఫ్, శకూరుజీ, మోహన్‌కారియా, చంద్రశేఖర్ అయ్యర్ సహాయ, వీళ్ళంతా సాక్ష్యాలను తదితర వివిధ వర్గాలు, తటస్థులకు అపాకర్యంగా లేని ప్రవర్తనమంత్రిఇళ్లోకటికావాలనిఅన్నారు.

అయితే శ్రీ జెస్సు ఈ సమాధానంతో సంతృప్తి చెందినట్లుకనిపించలేదు. తీన్ మూర్తి భవన్ మూడు మజాలాగల భవనంగా నిలువబడింది. దీన్ని నాలుగో మజాలంగా మేము తీసుకోవచ్చా అని ఆయనఅన్నారు.

ప్రస్తుతం బంగాల్లో తలెత్తున్న మంత్రుల స్థలాల కేటాయింపుపై ప్రశ్నలకు సమాధానమిస్తూ, బంగాలున్న ప్రాంతాన్ని పునరావృద్ధిచేసే పనుస్య ఇంకా పరిశీలనలోనే ఉందని గృహనిర్మాణశాఖమంత్రి శ్రీ కె. కే. షా అన్నారు ఈ సమస్యపై ఒక కమిటీ ఏర్పాటు చేయబడుతుందని ఆయన తెలిపారు.

1963 నుంచి 1969 వరకు భారత్‌లో జరిగిన అన్వేషణ కార్యక్రమంలో సోవియట్ నిపుణులు సహకరించారని ఆయన చెప్పారు.

టీచర్ల పదవీ విరమణపై సుప్రీం కోర్టు స్టే

విజయవాడ, మే 4

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపాధ్యాయుల వయోపరిమితి విషయంలో విధించిన నిబంధనల ప్రకారం, విధిత మేనేజ్‌మెంట్లు తమ క్రింద పనిచేసే ఉపాధ్యాయుల పదవీ విరమణ చేయించడాన్ని నిలుపుదల జేస్తూ ఈ రోజు సుప్రీంకోర్టు స్టే ఆర్డర్ జారీ జేసింది.

ఉపాధ్యాయులను పదవీ విరమణ చేయించడం, అక్రమమని వివక్షతతో కూడినదని ఆంధ్రప్రదేశ్ ఎలిమెంటరీ టీచర్స్ ఫెడరేషన్ (రిజిస్టర్డు) కార్యదర్శి శ్రీ వి. వి. సుబ్బయ్య, మరో 3338 మంది ఉపాధ్యాయులిచ్చిన దరఖాస్తులు దాఖలు జేసినందున, సుప్రీంకోర్టు స్టే ఆర్డరు మంజూరు చేసింది.

ప్రధానికి ప్రత్యేక గృహం

శ్రీమతి గాంధీ వివరణ

న్యూఢిల్లీ, మే 4

ప్రధానికి ప్రత్యేక ఎద్దలతో నుండే గృహ నిర్మాణం ఆలోచన విరమించలేదనీ, అయితే అది గొప్ప ప్రాధాన్యం లేనిదని ప్రధాని శ్రీమతి గాంధీ నేడు లోక్ సభలో వివరణ ఇచ్చారు.

మంత్రుల గృహ నిర్మాణంపైన ఆసక్తి గల ప్రశ్నల కాలంలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యమ్. యం. జెనర్కికి సమాధానమిస్తూ ప్రధానమంత్రికి ప్రత్యేకమైన గృహం అవసరమేనని అయితే అది పెద్ద ఇలు అనే దృష్టిలోగాక ఆఫీసుకు తగినస్థలం తదితరాలను దృష్టిలో పెట్టుకోవాలని శ్రీమతి గాంధీ సమాధానమిచ్చారు. అటువంటి గృహ నిర్మాణానికై ఒక ఆలోచన ఉందనీ, ఈ ఇల్లు నా కేశాలుండగు ప్రధానులకుశాశ్వత గృహంగా ఉండాలని నా భావన...ఇప్పటి వరకు అటువంటి భవనం లేదు. ఈ భవనం మే మిస్తుంటే విస్మరించడం లేదనీ ఇది ఒక ప్రధాని మాత్రమే కనీ దీనికి అధికతర ప్రాధాన్యత ఇవ్వాలని మేమను కోవటంలేదు అని ఆమె చెప్పారు.

ఇటువంటి ఇల్లు భవిష్యత్తులో కూడా చాల అవసరమనీ సందర్భార్థం వచ్చినవారు, ప్రతినిధి వర్గాలు, తదితరులకు ఆహ్లాదకరంగా లేని ప్రధానమంత్రిఇళ్లోకటికావాలనిఅన్నారు.

అయితే శ్రీ జెస్సు ఈ సమాధానంతో సంతృప్తి చెందినట్లుకనిపించలేదు. తీన్ మూర్తి భవన్ మూడు మజాలాగల భవనంగా నిలువబడింది. దీన్ని నాలుగో మజాలంగా మేము తీసుకోవచ్చా అని ఆయనఅన్నారు.

ప్రస్తుతం బంగాల్లో తలెత్తున్న మంత్రుల స్థలాల కేటాయింపుపై ప్రశ్నలకు సమాధానమిస్తూ, బంగాలున్న ప్రాంతాన్ని పునరావృద్ధిచేసే పనుస్య ఇంకా పరిశీలనలోనే ఉందని గృహనిర్మాణశాఖమంత్రి శ్రీ కె. కే. షా అన్నారు ఈ సమస్యపై ఒక కమిటీ ఏర్పాటు చేయబడుతుందని ఆయన తెలిపారు.

కేరళ సెక్రటేరియట్ ఉద్యోగుల ఆందోళన

తిరువనంతపురం, మే 4

కేరళ సెక్రటేరియట్ అసోసియేషన్‌కు చెందిన 1200 మంది రెండవరోజు కూడా నిరాహారదీక్ష కొనసాగించారు. వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం వ్యవహరించాలని అసోసియేషన్ కోరింది.

22½ అడుగుల పాము

పనిలా, మే 3

లిగాస్పీ నగరంలోని దక్షిణ ప్రాంతంలో ఒక రైతుకు 22½ అడుగుల పొడవుగల పామును బాస్కెట్‌లో పట్టి ఉంచినట్లు తెలిసింది.

ఈ పాము బరువు దాదాపు 60 కిలో గ్రాములు వుంది

ఈ పాము రోడ్డుమీదుగా వెళుతుండగా బాస్కెట్ రైతుకైన నెపోలియన్ పాచ్కో కాపుపట్టి పట్టి దానిని చంపి క్రింద పడేశాడు. తరువాత పాము నుండి దిగి ఒక పెద్ద బండతో దాని తలపై కొట్టాడు.

ఈ పాము 1963 నుండి దాదాపు 60 మందిని కరిచిందని స్థానికులు చెప్పుతున్నారు.

దొంగ రెవిన్యూ స్టాంపుల స్వాధీనం

అల్లాదాబాద్, మే 3

రు. 500 విలువగల దొంగ రెవిన్యూ స్టాంపులను నిన్న ఇక్కడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఇవి బీహార్ రాష్ట్రంలో ముద్రింపబడినట్లు తెలుస్తున్నది.

సోవియట్ యంత్రాలు

(1 వ పేజీ తరువాయి)

ఉన్న కార్యక్రమంలో సోవియట్ నిపుణులకు తగినంత అనుభవం లేదుగా అని శ్రీ కె. యస్. గుప్తా వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ కాస్పియన్ సముద్ర తీరంలో ఇదే విధమైన డ్రిల్లింగు పనులో సోవియట్ నిపుణులకు తగినంత అనుభవం ఉందని ఆయన తెలిపారు.

1963 నుంచి 1969 వరకు భారత్‌లో నూనె అన్వేషణ కార్యక్రమంలో సోవియట్ నిపుణులు సహకరించారని ఆయన చెప్పారు.

అమెరికా విద్యార్థుల సమ్మెకు పిలుపు

న్యూయార్క్, మే 4

కాంబోడియాలోకి అమెరికా సైన్యాన్ని ప్రవేశపెట్టిన నిక్సన్ నిర్ణయానికి నిరసనగా ఒక వారం పాటు విద్యార్థులు సమ్మె కొనసాగించాలని అమెరికాలోని 11 కాలేజీల విద్యార్థి సంఘాలకులు నేడు పిలుపు ఇచ్చారు.

కాంబోడియాలో తోక్కం చేసుకోవడంతో మన దేశం గడ్డు పరిస్థితిలో చిక్కుకొన్నదని, అమెరికా విద్యార్థి సంఘాలకులు కొలంబియా విశ్వ విద్యాలయంలో సమావేశమై, విముఖత చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ దుర్ఘటన ముందుగా, మన విద్యాలయాలకు హాజరుకావడం అర్థరహితం తప్ప మరేమీకాదు. అని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కాంబోడియా నుంచి విదేశ సైన్యాలు వైదొలగాలి

నేపాల్ మంత్రి డిమాండ్

కాఠ్మండు, మే 4

కాంబోడియా నుండి అన్ని విదేశ సైన్యాలను వెంటనే ఉపసంహరించుకోవాలని నేపాల్ విదేశాంగమంత్రి గెహేంద్రబహదూర్‌షా ఖండారీ నేడిక్కడ డిమాండు చేశారు.

ఇండోచైనాలో నెలకొన్న పరిస్థితి మెరుగుపడాలంటే ఈ చర్య అవసరం చేయాలని ఆయన నొక్కివక్కాణించారు.

కాంబోడియా పరిణామాలను తమ దేశం విచారాందోళనతో పరిశీలిస్తున్నదని శ్రీ రాజ్‌ఖండారీ పేర్కొన్నారు.

కాంబోడియా తటస్థ విధానాన్ని నెరపేందాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

కేంద్రం, రాష్ట్రాల సంబంధాలు

ఢిల్లీ సదస్సు సూచనలు

న్యూఢిల్లీ, మే 3

మారిన రాజకీయ పరిస్థితులదృష్ట్యా కేంద్ర- రాష్ట్ర సంబంధాలను పునర్వ్యవస్థీకరించాలని కమ్యూనిస్టునాయకులు శ్రీ భూపేష్‌గుప్తా నేడు యిక్కడ కేంద్ర- రాష్ట్ర సంబంధాలపై జరిగిన సదస్సులో ప్రసంగిస్తూ అన్నారు.

రాష్ట్రాల అధికారాలు పరిధిలోకి కేంద్రం రావడంనీ, రాజ్యాంగంలోని నిబంధనలను సవరించాలనీ, అందులో విస్పష్టంగా పేర్కొన్న అత్యవసర అధికారాలను తొలగించాలని అనుచు అన్నారు.

రాష్ట్రాలలో కేంద్ర రిజర్వు పోలీసును వుంచటం రాజ్యాంగ విరుద్ధమనీ, కేంద్ర రాష్ట్రాల పర్యటనకు ప్రధాన కారణం అదేనని శ్రీ జ్యోతిర్మయబసు (మార్క్సిస్టు) అన్నారు.

ఆర్థిక, తదితర సమస్యల పరిష్కారంగా కేంద్రం, రాష్ట్రాలను ముఖ్యమంత్రులిద్దరూ పాదిరిగా పరిగణిస్తున్నారని చాలా మంది సభ్యులు విమర్శించారు.

ప్రాంతీయ వ్యత్యాసాల నిర్మూలనకు అభివృద్ధి కార్యక్రమాలను పటిష్టవంతంగా అమలు సరచేయడం రాష్ట్రాలను పటిష్టవంతం చేయవలసిన అవసరమున్నదని సభ్యులు అభిప్రాయపడ్డారు.

శ్రీ విశ్వనాథం

పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ 1947నుండియింతవరకు కేంద్ర ఆర్థిక మంత్రులు రాష్ట్రాలను బికారులుగా మరిగిపోయారని అన్నారు.

రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ తప్పకుండా కేంద్రం చేతుల్లో ఆర్థిక అధికారాలు కేంద్రీకృతమై పోకుండా చూడవలసిన అవసరం ఉందని అంగీకరించారు.

సింధనులో కరువుభత్యం విలీనం

శ్రీ సేఠీ వివరణ

న్యూఢిల్లీ, మే 4

సింధనులో కరువుభత్యాన్ని విలీనం చేసే సమస్యను మూడవ వేతన సంఘం పరిశీలిస్తే ఫైనాన్షియల్ ఆఫ్ కామర్స్ మంత్రి శ్రీ వి. సి. సేఠీ నేడు లోక్ సభలో అన్నారు.

అయితే వేతన సంఘాన్ని వేతన స్వరూపాన్ని పరిశీలించడానికి నియమించినందున ఆ సంఘం పరిశీలనాంశాలలో సింధనులో క



గినీ ప్రతినిధివర్గం రాష్ట్రపతి గిరిని కలుసుకున్నారు.

నిరక్షరాస్యతా నిర్మూలనోద్యమం

చేపట్టవలసిందిగా కేంద్ర విద్యామంత్రి ప్రసంగం

న్యూఢిల్లీ, మే 4

దేశంలో నిరక్షరాస్యతను నిర్మూలించడానికి జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ప్రారంభించాలని కేంద్ర విద్యామంత్రి డా॥ వి. కె. ఆర్. వి. రావు, నేడిక్కడ పిలుపు ఇచ్చారు.

కొత్తగా ఎన్నికైన వయోజన విద్యపై జాతీయ సంఘం తొలి సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఆయన పై విధంగా దేశ ప్రజలకు పిలుపిచ్చారు.

నిరక్షరాస్యత నిర్మూలించే ఉద్యమాన్ని ఏదో కొన్ని వారాలకు, మాసాలకూ మాత్రమే పరిమితం చేయక, ఆ ఉద్యమాన్ని కనీసం ఒక అయిదేళ్ళపాటైనా కొనసాగించాలని శ్రీ రావు హెచ్చరించారు. కాబట్టి ఆ ఉద్యమాన్ని "భారతీయ అక్షరాస్యతా పంచవర్ష ఉద్యమం"గా మనం పేర్కొనవచ్చునని ఆయన పేర్కొన్నారు.

నిరక్షరాస్యతా నిర్మూలనం జరగకపోతే మనం ఏ రంగంలోనూ అభ్యుదయాన్ని సాధించలేమని విద్యామంత్రి విజ్ఞప్తి చేశారు.

వయోజన విద్య, వయోజన అక్షరాస్యతా పథకాలకుగాను కేటాయించబడిన మొత్తాలు రు. 10 నుంచి 11 కోట్లకంటే ఎక్కువ లేవని, అకారణంగా, రాష్ట్ర స్థాయిలోకానీ, కేంద్ర స్థాయిలోకానీ, నిరక్షరాస్యతా కార్యక్రమాలను అమలు పరచడం కష్టసాధ్యమైపోతున్నదని శ్రీ రావు పేర్కొన్నారు.

15-44 సంవత్సరాల మధ్య నున్న వయస్కులను అక్షరాస్యులను చేయుటకు మాత్రమే రు. 450 కోట్లు అవసరమవుతుందని విద్యామంత్రి తెలియచేశారు.

రాష్ట్రాలలో విద్యా బోధనను వెంటనే ఏర్పాటుచేయవలసిందిగా శ్రీరావు, వివిధ విద్యా మంత్రులకు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు పిలుపు

నిరక్షరాస్యతా నిర్మూలనకు దేశంలోని ఉన్నత పాఠశాలలు కాలేజీలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులంతా కృషి చేయాలని కేంద్ర విద్యామంత్రి విద్యార్థులకు పిలుపిచ్చారు.

10 రోజులలో నక్సలైట్ల అణచివేత

హోం మంత్రి ఆశాభావం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 4

శ్రీకాకుళం, నెల్లూరుజిల్లాల ప్రభుత్వ కంట్రోలులోనే వున్నాయనీ, మైదాన ప్రాంతాలలో నక్సలైట్ల దౌర్జన్యాలను సంబంధించిన పరిస్థితులను 10 రోజులలో అణచివేయగలమని నానాటికున్నట్లుగా రాష్ట్రహోంమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ చెప్పారు.

తీరప్రాంత జిల్లాలలో నక్సలైట్ల కార్యకలాపాలు హెచ్చుగా వున్నచోట్ల సందర్శక పోలీసు గస్తీదళాలను ఏర్పరుస్తూ ఉత్సవ్యగావించినట్లు మంత్రి చెప్పారు.

ఆయన నిన్న ప్రొద్దువాక గ్రామానికి వెళ్లి అక్కడ ఇటీవల నక్సలైట్లచే హత్య చేయబడిన యూస్వామి కుటుంబాన్ని పరామర్శించారు. అక్కడిగ్రామస్తులకు ధైర్యం చెప్పారు.

ఐ జి పి ప్రకటన

నక్సలైట్ల అదుపుకై తెలుసుకోవాల్సిన పద్ధతులను శాసనసభా సమావేశంలో పరిశీలించినట్లు పోలీసు ఇన్ స్పెక్టర్ జనరల్ శ్రీ అజాజ్ యహ్యా నేడు పత్రికలవారికి తెలిపారు.

గత సంవత్సరంకన్నా నక్సలైట్లదాడుల సంఖ్య తగ్గిందనీ, అయితే దాడులు ప్రాంతం మాత్రం విస్తరించిందని ఆయన అన్నారు.

అనంతపురం, చిత్తూరు జిల్లాలలోనుకాకుండా గోదావరి, నల్గొండ జిల్లాలలోనూ దాడులు జరిగాయన్నారు.

పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు.

మీకు ప్రజలు సహకరిస్తారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా, శ్రీకాకుళం జిల్లా పాలకొండలో స్థానికులకొందరు నక్సలైట్లను వ్యతిరేకించేందుకు ప్రయత్నించారని ఇన్స్పెక్టర్ జనరల్ తెలిపారు.

నేడిక్కడ జరిగిన సమావేశంలో తూర్పు గోదావరి, ఎర్నాకులం, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాల పోలీసు ఉన్నతాధికారులు పర్యటన జరిపారు. హోం మంత్రి ఐజి పి తో చాలా సార్లు చర్చించారు.

3342 అమెరికా విమానాల విధ్వంసం

టోక్యో, మే 4

ఉత్తర వియత్నాంలోని ఎన్‌ఘే, క్వాంగ్ చిన్ రాష్ట్రాలలో అమెరికాకుచెందిన రెండు విమానాలు కూల్చివేయబడ్డాయని వియత్నాం వార్తాసంస్థ నిన్న తెలిపింది. ఈ రెండింటితో కలిపి ఇప్పటికి 3 342 అమెరికా విమానాలు, ఉత్తర వియత్నాంపై పేల్చివేయబడ్డాయని హనోయినుండి వెలువడ్డ వార్త తెలిపింది.

ఉధాంట్ విచారం

ఐక్యరాజ్యసమితి, మే 4

వియత్నాం యుద్ధం మొత్తం ఇండోచైనా అంతటా ప్రమాదం ఏర్పడుతున్నదని ఐక్యరాజ్యసమితి సమాచారకార్యదర్శి ఉధాంట్ నిన్న ఇక్కడ అంతర్జాతీయ మహిళా ఓటర్ల సంస్థ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

"ఇక్కడ వియత్నాంలో యుద్ధ విషాదం మొత్తం ఇండోచైనా అంతటా అణుముప్పు ప్రమాదాన్ని మనం చూస్తున్నాం అని" ఆయన అన్నారు.

దాన్ని నివారించేందుకు మీరేదైనా ప్రతిపాదనలు చేయకపోవ్రా అని ఎత్రికా విలేకరులు అడుగగా ప్రశ్నింతగా తన వద్ద కొన్ని ఆలోచనలు, ప్రతిపాదనలు ఉన్నాయని వాటిని గురించి కొద్ది రోజులలో ఒక ప్రకటనలో తెలుపగలనని ఉధాంట్ అన్నారు. వాటిని అయా దేశాలు ఎలా స్వీకరించేది తనకు తెలియనన్నారు.

ఉత్తరవియత్నాం కమ్యూనిస్టుపార్టీ పిలుపు

మే 19న హోచిమిన్ జయంతి సందర్భంగా దేశవ్యాపితంగా ఉత్సవము జరుపాలిందిగా ఉత్తరవియత్నాం వర్కర్స్ (కమ్యూనిస్టు) పార్టీ పిలుపిచ్చింది. ఆరోజున బహిరంగ సభలు, ప్రదర్శనలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు దేశమంతటా నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా ఇవ్వబడ్డ వినాదాలలో మనకోసం మన పోరాటంకోసం హోచిమిన్ చిరకాలం జీవించే ఉంటాడు" అన్నది ఒకటి.

సైగాన్ ప్రతిపాదన

సైగాన్, మే 4

బుద్ధ జయంతి వియత్నాం నేత హోచిమిన్ జయంతుల సందర్భంగా మే 19న దక్షిణ వియత్నాం 24 గంటలపాటు యుద్ధ విరమణను పాటిస్తున్నదని సైగాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది.

వియత్నాంలో, ఉత్తర వియత్నాంలుకూడా దీనికి ఆమోదించినట్లయితే ఇది వియత్నాం యుద్ధంలో 15 వ విరమణ అవుతుందని మంత్రిత్వశాఖ పేర్కొంది.

మార్క్సిస్టులచే నక్సలైట్ల హత్య

—పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, మే 3

పశ్చిమ బెంగాల్ 24 పరగణాలజిల్లా అగర్ హారావద్ద నేడు నక్సలైట్లుగా చెప్పబడుతున్న యిద్దరు యువకులను మార్క్సిస్టుపార్టీ అనుయాయులు కత్తితో పొడిచి చంపారు.

ఒక మృత దేహానికి తుపాకి గాయాలున్నాయని, అదేమాదుంచి తుపాకిగుండును తీయడం జరిగిందని, మరొక మృత దేహం ఒక కుంటలో పడివుందని అడిషనల్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ కమలేష్ రాయ్ తెలిపారు.

మృతి చెందిన వారిద్దరూ మార్క్సిస్టు పార్టీకుచెందిన నక్సలైట్లపార్టీలోకి మారారు, ఇది మార్క్సిస్టుపార్టీ అనుయాయులోని ఒక వర్గానికి ఆగ్రహం కలిగించింది తిరిగి మార్క్సిస్టుపార్టీలోకి రావలసిందిగా వారికి యిచ్చిన అల్టిమేటం వైఫల్యంకావడం అనేది తరం తూటాల జరిగింది.

దాడిచేసినవారు, చేతులలోపట్టి ఆ యిద్దరు యువకులపైన కత్తులతో దాడిచేశారు. ఈ దాడిలో ఒక తుపాకిని వినియోగించారు ఈ సందర్భంగా ఎవరినీ అరెస్టుచేయలేదు

మరొక ఘటన

జాదవపూర్ ప్రాంతంలో జరిగిన మరొక ఘటనలో గాయపడిన ఇద్దరు వ్యక్తులను ఆస్పత్రికి తరలించారని, 24 పరగణాల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు.

మార్క్సిస్టుపార్టీ జరిపిన తుపాకీకాల్పులో సాల్టన్న కొందరు రెండు ఇళ్లపై దాడి చేసి ఇద్దరు వ్యక్తులను కత్తితో పొడిచారు.

ఈ ఘటనకు సంబంధించి ఎవ్వరినీ అరెస్టు చేయలేదు.

ఫొటో స్టూడియోపై నక్సలైట్లదాడి

ఖడ్గపూర్‌లో కమ్యూనిస్టుపార్టీ అనుయాయులకు చెందిన ఫొటో స్టూడియోపైన నక్సలైట్లు దాడిచేసి ధ్వంసం చేసిన సంఘర్షణ జరుగుచున్నదని వారు తీర్మానంచేసుకొని ఇద్దరు నక్సలైట్లను పట్టుకొని దేహశుద్ధిచేశారని అధికార ప్రచారం తెలిపింది.

ఫొటో స్టూడియోలో దెబ్బతిన్న యిద్దరు నక్సలైట్లు ఈనెల 2 వ తేదీ ఇదే రోజు అస్పత్రిలో మృతి చెందారు.

ఎక్స్‌పో ఉత్సవం

(1వ పేజీ తరువాయి)

వాలుగా జరుపుతున్నాయి. వాటిలో కలిసే ఒట్టుగా భారత జాతీయ దినంకూడా జరుపుతున్నారు.

ఈ సందర్భంగా ఎక్స్‌పోలో కళా సంబంధం ప్లాకార్డు భారత దేశానికి చెందిన కళ్యాణాపాలు, నృత్యసంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఎక్స్‌పోలోని విదేశీ ప్రదర్శన శాలల్లో విశిష్టమైన వాటిలో ఒకటైన భారత్ ప్రదర్శన శాల ప్రత్యేక జన ప్రవాహంతో కిటకిటలాడుతున్నది నేలవు దినాలు, అతి ఎక్కువమంది చూడటానికి అవకాశమున్న రోజులలో రోజుకు సుమారు 60 వేలమంది సందర్శకులు ఈ ప్రదర్శనశాలను దర్శిస్తున్నారు.

టర్కీ పవిలియన్లో ఎనిమిదివేల 100 మంది చొప్పున వస్తున్నారు. ఎక్స్‌పోకు వచ్చే సందర్శకులలో 18 నుండి 20 శాతం భారత ప్రదర్శనశాలను దర్శిస్తున్నారు. ఎక్స్‌పోలో మొత్తం 110 ప్రదర్శనశాలలు ఉన్నాయి. సాధారణంగా ఒక్కో సందర్శకుడు రోజుకు 20 నుండి 30 వరకు ప్రదర్శన శాలలను దర్శించాలని అనుకుంటారు.

ఈ లెక్కను బట్టి చూస్తే భారత ప్రదర్శన శాలను దర్శించే వారిసంఖ్య సంతృప్తికరంగానే ఉన్నదని నిర్వహణాధికారులు అభిప్రాయ పడుతున్నారు.

భారత సంస్కృతి

భారత ప్రదర్శన శాలలో వివిధ రంగాలలో భారత్ సాధిస్తున్న ప్రగతితో బాటు భారత దేశ సాంస్కృతిక కళాపోషణ, చరిత్ర కూడా ప్రతిపలించే విధంగా అలంకరించారు.

ఈ ప్రదర్శనశాలలో ప్రహరంగా ఉండేట్టుగా పెద్ద అష్టకిరీటమైన సమానాలను నిర్మించారు.

భారత గ్రామీణ వ్యవస్థను ప్రతిబింబించే మట్టిగోడల ప్రదర్శనశాల ముందుభాగాన అమర్చారు. మధ్యభాగంలో ఎత్తైన నిర్మాణాలు ఏర్పరచారు.

ప్రదర్శనశాల ప్రధాన నిర్మాణాన్ని అశోక దీపాలతో, శంఖు ఆకారంలో నిర్మించారు.

ఈ మూడింటికలయిక భారతదేశం అనే భావన చూపేందుకు నిర్మించారు.

ప్రదర్శనశాల లోపలిభాగంలో గోడలు కూడా మూడు భాగాలు వేర్వేరుగా వివిధ రంగాలను సంబంధించినవి అలంకరించారు. భారతసంస్కృతి, కళలు అదారాలు,ప్రదర్శనశాల పైభాగంలో. మధ్య అంతస్తులో అమర్చారు. క్రింది అంతస్తులో భారత్ ఆధునికీకరణ, పారిశ్రామిక అభివృద్ధి ప్రదర్శించారు.

జలపాతాలు

ప్రదర్శనశాల బయట ఏర్పరచిన జలపాతాలు వాటికవే సాటి. రోజుకు అనేకజ్యాతులైన సందర్శకులు ఆ జలపాతాలవద్ద వివిధ రంగులలో తమ ఫొటోలు తీయించుకుంటున్నారు.

ప్రదర్శనశాల క్రింది అంతస్తులో ఏర్పరచిన భారత అధునికీకరణ, పారిశ్రామికీకరణకు ప్రతీకగా పాలు సందర్శకులలో ఎంతో ఆసక్తిని కలిగిస్తున్నాయి. 13 వేల తదనపు అడుగుల విస్తీర్ణం ఉన్న ప్రదర్శనశాల క్రింది అంతస్తులో భారతదేశ ప్రగతి, అణుశక్తి రోదసీ పరిశోధనలు ఉక్కు ఉత్పత్తి, గనులు, అటవీయం, రసాయనాలు, ఎరువులు, భారీయంత్రాలు, యంత్రపరికరాలు, భారీమిషన్లు, విద్యుదుత్పత్తి రంగం, ఆటోమొబైల్స్, రేలిక్రైపై ఇంజనీరింగ్ వస్తువులు, విద్యుదాధార వస్తువులు వ్యవసాయ ఉత్పత్తులు తదితరాలను గూర్చిన ప్రతిపాదాలు ప్రదర్శించారు.

సాంస్కృతిక చారిత్రక విశేషాలు

భారత్‌నుండి బౌద్ధమతం జపాన్‌కు వ్యాప్తి ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని బుద్ధ విగ్రహాన్ని మ్యూజియం ఏర్పాటు చేయబడింది.

బుద్ధుని జీవితానికి సంబంధించిన చిత్రాలు శిల్పాలు ఫొటోలను పెద్దసైజులో అలంకరించారు.

11 వేల తదనపు అడుగుల విస్తీర్ణం ఉన్న రెండవ అంతస్తులో ఈ ప్రదర్శన ఏర్పాటు చేయబడింది.

ప్రదర్శనశాల అడిటోరియంలో రోజూ మూడుసార్లు భారత నృత్యాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.

భారతప్రదర్శనశాలలో 'తెల్లపులి' బాగా ప్రచారం పొందింది. దాగా పేజీ తెచ్చి పెట్టింది కూడా.

సోవియట్ ఉప ప్రధాని, ఇథియోపియా ఉప ప్రధాని, వెనాడ్ రాజు,రాణి, పేర్చ్ రాకుమారుడు, మారిషస్ ప్రధాని, హిందూదేశయాత్రా కుమారుడు తదితర ప్రముఖులు భారత ప్రదర్శన శాలను దర్శించినవారిలో వున్నారు.

పర్వతారోహణలో జపాన్ విజయం

కాఠ్మండు, మే 3

నేపాల్‌లోని 22,832 అడుగుల ఎత్తుగల టుకుచే పర్వత శిఖరాన్ని జపాన్ త్రివిధ పర్వతారోహణ బృందం అధిరోహించింది.

డా॥ మెహతాబ్‌తో సంజీవరెడ్డి చర్చలు

భువనేశ్వర్, మే 3

ఒరిస్సా జన కాంగ్రెసు నాయకులు డా. హరేకృష్ణ మెహతాబ్, సిండికేట్ కాంగ్రెసు నాయకులు శ్రీ యస్. సంజీవరెడ్డి నేటి మధ్యాహ్నం చర్చలు జరిపారు.

వీరిద్దరూ దాదాపు 30 నిముషాలపాటు చర్చలు జరిపారు.

ఒరిస్సా సిండికేటు కాంగ్రెసునాయకులు శ్రీ సదాశివత్రిపాఠీతో శ్రీ సంజీవరెడ్డి నేటి ఉదయం ఒక గంటపాటు రహస్య చర్చలు జరిపారు.

నేటి సాయంత్రం ఒరిస్సా సిండికేట్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగించారు.

1972 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని క్రమంగా పార్టీని నిర్మించవలసిందిగానూ, సత్యాన్ని చేర్చించవలసిందిగానూ ఆయన కార్యకర్తలకు ఉద్బోధించారు.

ఈ సమావేశానికి హాజరైనవారిలో ఒరిస్సా సిండికేట్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ విజయ కుమార్‌పాణి, కటక్ జిల్లా కమిటీ అధ్యక్షుడు శ్రీ దీనబంధు సాహూ, శ్రీయుతులు బిజాని తరుణ పట్నాయక్, పినయకుమార్ మహంతిలు ఉన్నారు.

భారత్ మరొక వియత్నాంగా మారుతుందట

శ్రీ సంజీవరెడ్డి జోస్యం

భువనేశ్వర్, మే 3

నక్సలైట్ల కార్యకలాపాలను అదుపులో తీసుకురాకపోతే భారత్ మరొక వియత్నాంగామారుతుందని సిండికేటు కాంగ్రెసు నాయకులు శ్రీ యస్. సంజీవరెడ్డి నేటి రాత్రి ఇక్కడ ఉత్కళ సిండికేటు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

నక్సలైట్ల దుర్మార్గాలను అదుపు చేయకపోతే వారికి చేరా ప్రభుత్వం అయినాకు ఇష్టం లేదని, విదేశీయయాత్రతో భారతీయులనుదండుపు తారని ఆయన అన్నారు.

బీహార్, ఒరిస్సా ఆంధ్రప్రదేశ్‌లతో పాటు పశ్చిమ బెంగాల్, అస్సాంలోని కీలక ప్రాంతాలలో నక్సలైట్లు జరుపుతున్నదని అన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వం బలహీనంగా ఉన్న కారణంగా, నక్సలైట్ ఉద్యమాన్ని అణచడానికి, దాన్ని తీసుకొనేశక్తి కేంద్రానికలేదని ఆయన చెప్పారు.

తూర్పు మండలం డేవిస్‌కప్

ఆస్ట్రేలియాపై భారత్‌కు 2-1 ఆధిక్యత

బెంగుళూరు, మే 4

తూర్పు మండలం డేవిస్‌కప్ ఫైనల్‌లో భారత జట్టు ఆస్ట్రేలియాపై 2 0 ఆధిక్యతను సంపాదించింది.

నిన్న 2.2 పెట్టెలో ఆగిపోయి రెండవ సింగిల్స్ పోటీ నేటి పునర్ప్రారంభం ప్రారంభం కావడంతో మూడవ సెట్‌ను జైదీప్ ముఖర్జీ గెలుచుకొని భారత్ ఆధిక్యతను 2.1 కి చేర్చారు.

తర్వాత డబుల్స్ పోటీని ఆస్ట్రేలియా గెల్చుకున్నది. దీంతో భారత్‌కు 2.1 ఆధిక్యత లభించింది.

మొదటి సింగిల్స్‌ను ప్రేమ్‌జిత్ లాల్‌ను గెలుచుకున్న విషయం వాతకులకు విదితమే.

జైదీప్ ముఖర్జీ 3 6 6 8, 6 4, 6.3, 6.2 గేముల్లో ధీర్ శ్రేలిని ఓడించారు.

అత్యంత పట్టుదలతో ఆడిన జైదీప్ తన ప్రత్యర్థియైన డక్ నిర్వీయనే భగ్నం చేశాడు.

కృష్ణన్ అభినందనలు

భారత డేవిస్ కప్ బృందం కెప్టెన్, రామనాథన్ కృష్ణన్, భారత క్రీడాకారుల విజయం పట్ల హర్షం వ్యక్తంచేశారు.

కృష్ణన్ నవ్వుతూ ఇలాఅన్నారు. "మన ఆటగాండ్రు చక్కగా ఆడారు. వారు గత మూడు రోజులుగా ఆడినట్టు క్రికెంలో ఎన్నడూ ఆడలేదు నేను చూడలేదు. వారు చాలా గొప్పగా ఆడారు."

మైసూర్ ముఖ్యమంత్రి

డేవిస్‌కప్ తొలి సింగిల్స్‌లో ప్రేమ్‌జిత్ లాల్ విజయం సాధించినందుకు అభినందిస్తూ మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ బెంగుళూరు, మే 4 నిన్న సందేశం పంపారు.

ఎగ్జిబిషన్ మ్యాచ్

భారత - ఆస్ట్రేలియా డేవిస్‌కప్ ఆట గాంధీమధ్య మే 6 వ తేదీన పూనాలో జరుగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ వాయిదా వేయబడింది. ఈ ఆట మే 10 న జరుగుతుంది

డబుల్స్ పోటీలో ఆస్ట్రేలియా విజయం

డబుల్స్ పోటీలో ఆస్ట్రేలియా 15.13, 6 4, 6 4 స్కోరుతో భారత్‌పై విజయం సాధించింది.

భారత్ తరపున ప్రేమ్‌జిత్‌లాల్, జైదీప్ ముఖర్జీలు ఆడారు.

ఆస్ట్రేలియా తరపున జాన్ అలగ్జాండర్, అలాన్ స్టాన్‌లు ఆడారు.

మొదటిసెట్ ఆటకు 80 నిముషాలు పట్టింది. ఇరుపక్షాలమధ్య పోటీ తీవ్రంగా సాగింది. అయితే తరువాత భారత్ ఆటగాళ్లు ఆటపై పట్టు కోల్పోయారు. దానితోమిగతా రెండు సెట్లను ఆస్ట్రేలియా తేలికగా గెల్చుకున్నది

రివర్స్ సింగిల్స్ పోటీలు రేపు జరుగుతాయి.

కేరళ మంత్రివర్గం పట్ల సిండికేట్ వైఖరి

కోజికోడ్, మే 3

కేరళలో అల్పసంఖ్యాకుల మంత్రివర్గానికి మద్దతును ఉపసంహరించుకునే విషయమై తమ పార్టీ ఏవిధమైన తొందరపాటు నిర్ణయం చేయలేదని సిండికేట్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ నాదిక్ అలీ నేడిక్కడ ప్రకటించారు.

"రాష్ట్ర ప్రయోజనం దృష్ట్యా, అల్పసంఖ్యాక మంత్రి వర్గాన్ని బలపరచాలని మేము అనుకుంటే, మేమా మంత్రి వర్గానికి మా మద్దతును కొనసాగిస్తాం. అదే విధంగా మా మద్దతును ఉపసంహరించుకోవాలనుకుంటే, మా మద్దతును ఉపసంహరించుకోవడానికి మేము వెనుకాడము, అయితే ఆ విషయమై మేము ఆసాంతమీగా ఎలాంటి నిర్ణయం చేయబోము అని శ్రీ నాదిక్ అలీ తమ వైఖరిని వివరించారు.

ఇక్కడ జరిగిన సిండికేట్ కాంగ్రెసు ప్రాంతీయ సమావేశాలను ప్రారంభోత్సవం చేస్తూ, కేరళలో తమ పార్టీ ఒక శక్తివంతమైన ప్రతిపక్షంగా వ్యవహరిస్తుందని ఆయన చెప్పారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీ, దాని సాహచర్యం గల పార్టీలతో ఎన్నికల పొత్తు కుదుర్చుకొనే అవకాశముందని శ్రీ నాదిక్ సూచించారు.

గుజరాత్‌లో హితేంద్ర దేశాయ్ మంత్రి వర్గాన్నికూల్చివేయటానికి అవినీతి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు.

వ్యవసాయం, పరిశ్రమలలో శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానం

వెల్లూరులో రాష్ట్రపతి శ్రీ గిరి ప్రసంగం

వెల్లూరు, మే 3

శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వ్యవసాయాన్ని, పరిశ్రమలను ఆధునికీకరణ చేయడమే దారిద్ర్యం, నిరుద్యోగం సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గమని నేడిక్కడ జరిగిన పౌర సన్మానానికి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సమాధానమిస్తూ తెలిపారు.

సమాజ ప్రాదమికావసరమైన ఈ లక్ష్యం వైపు పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యా విధానాన్ని మలచాలని ఆయన అన్నారు.

స్వావలంబన, పెద్దో సంపన్నమైన, స్వయం కృషితో జీవించగలిగిన యువతులను, యువకులను మన పౌరులలో, కళాశాలలు తయారు చేయాలని అన్నారు.

పౌర విషయాలను ప్రస్తావిస్తూ వాటిపట్ల పాఠశాల ఒక్క మున్సిపాలిటీ బాధ్యతే కాదు, తన ఇంటిని, పరిసరాలను పరిశుభ్రముగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిదీ అని ఆయన చెప్పారు.

ఆరోగ్యకరమైన పరిస్థితులలో జీవించాల్సిన అవసరాన్ని ప్రజలచే గ్రహింపజేయడానికి ప్రయత్నించ గలిగిన సాంఘిక కార్యకర్తలు, వాలంటీర్ల దళాలు ప్రతి వాడలోనూ, వీధిలోను వుండాలని ఆయన సూచించారు.

తరువాత రాష్ట్రపతి ఇక్కడ క్రైస్తవ వైద్య కళాశాలలో ఆహార సమస్యాలను తీర్చేటట్లు ప్రారంభోత్సవం చేస్తూ ఆధునిక ప్రజలకు అగ్రతాంబూలం సమగ్ర వైద్య విధానాన్ని రూపొందించాలని అన్నారు.

అర్హతగలిగిన అల్లోపతిక్ డాక్టర్లు పరిమితమైన సంఖ్యలో నున్నారు. రోగుల సంఖ్యకు తగినంత సంఖ్యలో డాక్టర్లు తయారు కావాలంటే దీర్ఘకాలంపడుతుంది. అందుచేత స్వదేశీ వైద్య విధానాన్ని, హోమియోపతిని వినియోగించు కోవాలి అవసరమైనచోట వైద్యసదుపాయం లభించక లేదు అనేభావం పూడిపోవడం అని శ్రీ గిరి తెలిపారు.

సంక్షోభదశ

మనదేశ చరిత్రలో సంక్షోభ దశలో మనం పయనిస్తున్నామని. గుర్తుంచుకొని కర్తవ్యాన్ని నిర్వహించడంలో ప్రజలు మహత్తరమైన బాధ్యత వున్నదని ఆయన అభివర్ణించారు.

కుల తత్వాలను, ప్రాంతీయ తత్వాలను నిర్మూలించి దేశానికి సేవచేయాలి. సామాన్య మానవుని ప్రయోజనంకొరకు, కనీసం మూడుపూటల తిండి కలిగించేటట్లుగా ప్రభుత్వం పనిచేయటంగా చూపేందుకు ప్రజలపై బాధ్యతవున్నదని ఆయన అన్నారు.

రాష్ట్ర మార్క్సిస్టు కమిటీ సమావేశం

విజయవాడ, మే 4

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు (మార్క్సిస్టు) కమిటీ సమావేశం ఈ నెల 2 వ తేదీన శాసనమండలి సభ్యులు శ్రీ సంగడూరి ప్రసాదరావు అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సమావేశం ఈ నెల 5 వ తేదీవరకు జరుగుతుంది.

ఆందోళనాకారులచే బస్సుకు నిప్పు

కొత్తగూడెం, మే 4

ఇక్కడికి 8 కిలోమీటర్ల దూరాన లక్ష్మీదేవిపల్లె గ్రామం వద్ద ఎలూరు - భద్రాచలం బస్సుకు తెలంగాణా ఆందోళన కారులు నిప్పంటించారు.

పోలీసులు వారిని వెంటాడి, ఒకరిని మాత్రం అక్కడే పట్టుకున్నారు. తరువాత ఇద్దర్ని అరెస్టు చేశారు. బస్సులో కొంత భాగం నష్టపోయింది.

నిన్న సాయంత్రం ఆందోళన చాలాచోట్ల, పేరుపాలెం వద్దనుకోటప్పుపై రాళ్ళు దేవ్వాడు.

నర్మదా ట్రిబ్యునల్ సభ్యునిగా శ్రీ ఇ. వెంకటేశం

హైదరాబాద్, మే 4

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఇ. వెంకటేశం నర్మదా నదీజలాల వివాద ట్రిబ్యునల్ సభ్యుడుగా నియమించబడ్డారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ వి రామస్వామి ఇప్పటికే చైర్మన్‌గా నియమించబడ్డారు. కేరళ హైకోర్టు న్యాయమూర్తి గోపాలన్ నంబియార్ ఈ త్రిసభ్య ట్రిబ్యునల్‌లో సభ్యులు.

మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య నర్మదానదీ జలాల సంబంధమే ఈ నదీజలాల వివాదం.

కేంద్రానికి వి. బి. రాజు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 3

తెలంగాణా ఆందోళనకారులను పోలీసులు అణచివేస్తున్నారనీ, దానిని నిరోధించేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని తెలంగాణా యునైటెడ్ ప్రంటు పార్టీ పార్లమెంటు సభ్యులు శ్రీ వి బి రాజు నేడు ఇక్కడ ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

దాడులు, దౌర్జన్యాలే విడమరచి లేకుండా పోలీసులు అతి క్రూరంగా ప్రవర్తిస్తున్నారనీ తెలంగాణా ప్రజలలో కేంద్రం సంబంధాలు చెడకుండా వుండేందుకు కేంద్ర రిజర్వు పోలీసును ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు.

బీహార్ చెరుకు ఫ్యాక్టరీల బకాయిలు రు. 6 కోట్లు

పాట్నా, మే 3

చెరకు ఉత్పత్తిదార్లకు రావలసిన రు. 6 కోట్ల బకాయిలలో, రు. 1 కోటి చెల్లించడానికి బీహారు చెరకు ఫ్యాక్టరీల యజమానులు నేడిక్కడ అంగీకరించారు.

ముఖ్యమంత్రి శ్రీ దరోగ ప్రసాద్‌రాయ్ ఏర్పాటుచేసిన చెరకు ఫ్యాక్టరీల-యజమానుల సమావేశంలో పై వాగ్దానం చేశారు.

బకాయిలను మూడునెలలోపల చెల్లించవలసిందిగా ముఖ్యమంత్రి కోరగా, వారం రోజుల వ్యవధి కావాలని యజమానులు కోరారు.

చెరకు ఫ్యాక్టరీల యజమానులు బకాయిలను చెల్లించని పక్షంలో రేపటి నుంచి నిరాహార దీక్షకు పూనుకుంటానని సి యస్ పి. శాసనసభాపార్టీ నాయకులు శ్రీ సుధాకర్ నారాయణసింగ్ ప్రకటించారు. బీహారు చెరకు ఉత్పత్తిదార్ల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సుధాకర్ నారాయణ సింగ్ మాట్లాడారు.

ఉత్పత్తి దార్లకు బకాయిలు చెల్లించడమే కాకుండా, వారికి ఎరువులు, పురుగుమందులు సరఫరా చేసిన వారంరోజులలోపల చెల్లించేటట్లు చేయడానికి అర్థికమంత్రి తీసుకురావాలని బీహారు చెరకు ఉత్పత్తిదార్ల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సుధాకర్ నారాయణ సింగ్ మాట్లాడారు.

ఉత్పత్తి దార్లకు బకాయిలు చెల్లించడమే కాకుండా, వారికి ఎరువులు, పురుగుమందులు సరఫరా చేసిన వారంరోజులలోపల చెల్లించేటట్లు చేయడానికి అర్థికమంత్రి తీసుకురావాలని బీహారు చెరకు ఉత్పత్తిదార్ల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సుధాకర్ నారాయణ సింగ్ మాట్లాడారు.

బెంగాల్ గవర్నర్ చర్యలపట్ల కాంగ్రెస్ నిరసన

కలకత్తా, మే 3

బెంగాల్ గవర్నర్ శ్రీ ధవన్ రాష్ట్ర పరిపాలన నిర్వహణ విధానాన్ని బెంగాల్ కాంగ్రెస్ విమర్శించింది.

గవర్నర్ మంత్రిమండలి చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరడం మరి బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తెలియచ్చారు.

రాష్ట్రంలో నిరుద్యోగ నివారణకై కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, మూసివేయబడ్డ మిల్లులను, ఫ్యాక్టరీలను తెరిచి తెరిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ ఒక తీర్మానంలో కోరింది.

విద్యా సంస్

దేశంలో పెక్కుచోట్ల నీటి ఎద్దడి

న్యూఢిల్లీ, మే 3

వేసవి వచ్చింది. అప్పుడే దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎటిఎద్దడి మొదలయ్యింది. పట్టణాలు, పల్లెటూళ్ళన్నీ ఈ దెబ్బకుతట్టుకోవల్సి వస్తోంది ఒక్కో ప్రాంతంలో నయితే కరువు పరిస్థితులు అప్పుడే పొడసూపుతున్నాయి.

పంజాబ్‌లో మంచినీటి ఎద్దడి లేదు, గుజరాత్‌లోని 5 జిల్లాల్లో, రాజస్థాన్‌లోని అనేక గ్రామాల్లో పట్టణాల్లో నీటి ఎద్దడి విస్తరించబడుతుంది. బెంగాల్‌లోని రెండు జిల్లాల్లో కరువు పరిస్థితులు తలెత్తుతున్నాయి.

తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లలో పోయిన సంవత్సరం ఎద్దడివలెకాక, గత వర్షాల కారణంగా ఈ వేసవి పెద్ద సంక్షోభమేమీ తీసుకురాదని అధికార్లు అంటున్నా, వివిధ రాష్ట్ర రాజధానుల్లో ఉన్న యు. యన్. ఐ. బ్యూరోల వార్తల ద్వారా ఈ సమాచారం తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ : బ్రహ్మాండమైన కృష్ణా గోదావరులు ప్రవహిస్తున్న రాష్ట్రంలోని 20 వేల గ్రామాలలో 13 వేల గ్రామాలకు మంచినీటి సౌకర్యం లేదు.

సంవత్సరం పొడుగునా కరువుప్రాంతాలుగా 71 తాలూకాలు ప్రకటించబడ్డాయి. 45 పట్టణాలకు నీటి సరఫరా ఉంది. ఇంకా 18 పట్టణాలు 4 వ ప్రణాళికాకాలంలో నీటి ఎంపికం పథకం క్రిందికి వస్తాయి. లోపభూయిష్టమైన నీటి సంపకం విధానంవల్ల నదుల ఒడ్డునవున్న విజయవాడ, రాజమండ్రి లాంటి పట్టణాల్లో కూడా పంపుల ముందు జనం కొట్లాటే దాంతాయలాంటి క్యూల్లో నుంచోవాల్సివస్తుంది. నికింద్రాబాద్ కూడా లేకపోతే, బొంగతనాలవల్ల నీటి ఎద్దడి ఎదుర్కొంటుంది హైదరాబాద్‌లో కొన్ని ప్రాంతాల్లో 24 గంటలూ సప్లయి ఉండగా కొన్ని ప్రాంతాల్లో నిర్ణీత సరఫరా మాత్రమే ఉంది. అనంతపూర్, కర్నూల్. మొదలైన కరువుజిల్లాల్లో యూనిసెఫ్ యిచ్చిన డ్రిల్లింగ్ యంత్రాలతో డు. 31 లక్షల ఖర్చుతో 11,00 నూతుల త్రవ్వకం జరుగుతున్నది.

బీహార్ : రాష్ట్రంలోని అన్నిజిల్లాకేంద్రాలకు నీటి సరఫరాఉంది. ఖాదారిగాక ఇతర ప్రాంతాల్లో 41 నల్ దిబిలన్నిటికు 20 కి మాత్రమే పంపునీరు వెళ్తుంది. ఇదిగాక 224 వేల జనాభా ఉన్న 10 ఇతర పట్టణాలకు నీటి సరఫరా ఉంది. పట్టణప్రాంతాల్లోని ఈ మొత్తం సరఫరా 3.01 మిలియన్ల జనాభాలో 2 3 మిలియన్లకు మాత్రమే అందుతుంది. కేవలం 183 గ్రామాలకు, 485 కాలనీలకు మాత్రమే నీటిసరఫరాఉంది. ఇది 3 లక్షల జనాభాకు అందుతుంది

గుజరాత్ : 5 జిల్లాల్లో నీటి ఎద్దడిపుంది. అప్పుడే బాలామంది కి దిబిలు జిల్లాలకు వలస పోతున్నారు. ప్రభుత్వం, జిల్లా పరిషత్తులు నూతుల త్రవ్వకం మొదలుపెట్టాయి.

హర్యానా : సాధారణంగా కరువు జిల్లాలైన హిసార్ మొహిందర్‌ఘర్‌లలో నీటి కొనం వాటర్ వర్క్సు నిర్మాణం మొదలు పెట్టారు. లక్ష, రెండు లక్షల గ్యాలన్లు పట్టే 25 వాటర్ వర్క్సు నిర్మాణం వల్ల పరిస్థితి మెరుగైంది.

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని 219 పట్టణాలలో 88 పట్టణాలకే సరైన నీటి సరఫరా కేంద్రాలున్నాయి. కొత్త బడెట్‌లో డు. 3 5 కోట్లు నీటిసరఫరాకు కేటాయించారు. 29 కొత్త సరఫరా కేంద్రాల నిర్మాణానికి పని మొదలయ్యింది. ఇందోర్‌లో గొట్టపు బావులకై ప్రయత్నాలు చేస్తున్నారు.

మహారాష్ట్ర, పట్టణ, గ్రామీణప్రాంతాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా వుంది. 35 వేల గ్రామాలకు 9 50) గ్రామాల్లో భూమిపైన నీరు దొరికేఅవకాశంలేదు. 8000 గ్రామాల్లో నూతుల త్రవ్వకానికి ప్రభుత్వం పథకం వేసింది. ఇది 1970-71 పూర్తవుతుందట!

మళ్ళీ వర్షాలు వచ్చేవరకు నీటిని వచ్చే రెండు నెలలకు నిల్వచేసి సరఫరా చేయడానికి బొంబాయి కార్పొరేషన్ నిర్ణయించింది

210 మునిసిపాలిటీలలో 51 మునిసిపాలిటీలు మంచి నీటిసరఫరా పథకాలను పూర్తి చేయలేదు, ఇవి 4 వ ప్రణాళికాంతానికి పూర్తి చేస్తారట!

మైసూరు : 26,400 గ్రామాలకు, 3500 గ్రామాలకు నీటి సరఫరా లేదు 215 పట్టణాలలో 70 పట్టణాలకు నీటి సరఫరా లేదు. 80 అడుగుల లోతున కూడా నీరువుదని గ్రామాలిక్కడ వున్నాయి డు. 45 కోట్లలో ప్రభుత్వం నీటి సరఫరా పథకం తలపెట్టింది.

ఒరిస్సా : 3500 జనావున్న 60 గ్రామాలలో మాత్రమే పంపు నీటి సౌకర్యంవుంది. ప్రజలవద్దనుండి బదేసి రూపాయలు వొసూలు చేసి నీటి సరఫరా చేద్దామనిప్రభుత్వ మాలోచిస్తున్నదట!

పంజాబ్ : ఇక్కడ పరిస్థితిదారుణంగా వేడెంది. సరహింద్, బికానా మొదలైన కాల్వలకు సట్లెజ్, బియాస్, రావినుండి నీరు వస్తుంది ఇవి పంజాబ్ అంతటికి సరఫరా చేయగలవు.

రాజస్థాన్: తియ్యటి జాగేనీరు ఇక్కడ దొరకడం బహు అరుదు. డు. 1,5 కోట్ల ఖర్చుతో కూడిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. 600 నీటి ఎద్దడి గ్రామాలకు ఒంటెలు, ట్రక్కుల ద్వారా నీటి సరఫరా జరుగుతుంది

తమిళనాడు : ఈ సంవత్సరం పరిస్థితి పోయిన వర్షాల కారణంగా బాగానే ఉంది. 84 మునిసిపాలిటీలకు 73,18 పట్టణాలకు 13,126 పంచాయితీలకు నీటి సరఫరా పథకాలను అమలులోకి తేబడ్డాయి.

ఉత్తరప్రదేశ్ : ఇక్కడ కూడా మద్రాసు పరిస్థితిలే! 248 పట్టణాలకు 144 సరఫరా పథకాల నమలుపరిచాయి జాతీయ నీటి సరఫరాకు ప్రభుత్వం డు. 3 కోట్లు వెచ్చిస్తోంది.

పశ్చిమబెంగాల్ : నీటిఎద్దడి ఇక్కడ వినరీతంగావుంది. దీనివల్ల పంటలు తదితరాలకు చాల నష్టం. పురూలియాలో మగ్గురు ఆకలిచావుకు గురయ్యారని వార్త.

రామనాథపురం, మే 3

నక్సలైట్లనుఅణచడానికి కేంద్రప్రభుత్వం తీసుకొన్న ప్రస్తుత చర్యలు తగినంతగా లేవని పుదుచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ పరూక్ మారికార్ నేడిక్కడ అన్నారు.

నక్సలైట్లను అణచడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపాడు.

ఎంతటి స్థిరత్వం?

గుజరాత్ మంత్రివర్గం సుస్థిరంగా ఉందని మురార్జీ ప్రకటన—వార్త

—By Agreement with Sankar's weekly

గుజరాత్ సిండికేట్‌లో సంక్షోభం

మురార్జీ శిఖండి పాత్ర విఫలం

(బి ఏ ఏ విలేకరి)

రాజకోట, మే 4

గుజరాత్‌లో చరిత్ర పునరావృతమై,ఏడేళ్ళ క్రితం డాక్టర్ జీవరాజ్ మెహతా మంత్రివర్గంకూలిపోయినట్లే తిరిగి ఇప్పుడు సిండికేట్ ప్రభుత్వం కూలిపోయే సూచనలు కనిపిస్తున్నాయి

సిండికేటు పక్షం లోలోపల దుడుకుతున్న అంతఃస్పర్థలవల్ల ఈ పరిస్థితులు ఏర్పడవచ్చని అనుమానం కలుగుతోంది.

రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ సంక్షోభ పరిష్కారానికి మధ్యంతర ఎన్నికలు జరిపించాలని మురార్జీదేశాయ్ అనడంతో అధికారంలోవున్న హితేంద్రదేశాయ్‌వర్గానికిగుండెలో మీద బాంబు పడ్డట్టయింది

సిండికేటు కాంగ్రెస్ పార్టీ మొత్తం ముఖ్యమంత్రి వెనకచేరారు.

ఇటీవల ఇక్కడ జరిగిన సిండికేటు కాంగ్రెస్ పార్టీ సమావేశంలో శ్రీ కాంతూరాయ్ దేశాయ్ వంటివారు ఈ మధ్యంతర ఎన్నికల ప్రతిపాదనను మొదట వాదించారు. కొంతమంది ఆయనను బలపర్చారు. అయితే కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తం దాస్ పాటిల్ వంటి దిట్టమైన చేతులు మాత్రం ఆ సమావేశంలో ఆ ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఇతర విషయాలు చర్చించకుండా నిర్ణయం పార్టీ నాయకులికే వదలివేశారు. ఈ విషయం అక్కడితో ఆగిపోలేదు

ఆ తరువాత పి. పి. సి. అధ్యక్షులు శ్రీ వజుభాయ్‌షా వంటివారు ఈ మధ్యంతర ఎన్నికల ప్రతిపాదనను బలపర్చటం చివరకు ఈ విషయాన్ని మురార్జీ దేశాయ్ బహిరంగంగా బలపర్చటం కూడా జరిగింది. శ్రీ మురార్జీ అహమ్మదాబాద్‌లో అడుగు పెడుతూనే తాను గుజరాత్‌లోనేకాగా కేంద్రంలో కూడా మధ్యంతర ఎన్నికలు జరపాలని ప్రతిపాదనకు సముఖుడనని ప్రకటించుకున్నారు.

త్రిపక్ష కూటమి

జనసంఘ్, స్వతంత్ర పార్టీలతో రిట్రీలో చర్చించాక సిండికేటు నాయకులు ఈ మధ్యంతర ఎన్నికల ఎత్తుగడను రూపొందించారు.

బ్రహ్మాండమైన త్రిపక్ష సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు వారి ప్రయత్నంలో ఇవి దాగాలు.

అయితే నాయకత్వంలో మాత్రం ప్రస్తుతం మార్పు అవసరముందనని శ్రీ మొరార్జి హితేంద్ర దేశాయ్‌ను బలపరుస్తున్నట్లు చెబుతున్నారు.

అధికారవర్గాల ప్రకారం మురార్జీ ప్రతిపాదనను యిక్కడి రాష్ట్ర నాయకులు తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తున్నది. గుజరాత్ పి సి సి నాయకులు ఒక్కవక్క, మంత్రివర్గం మరోవక్క యీ ప్రతిపాదన పట్ల అభిప్రాయ భేదాలు ప్రకటించినట్లు తెలియవస్తున్నది.

అందుకు ప్రత్యామ్నాయంగా పార్టీని పిరాయించిన కాంగ్రెస్‌ను తిరిగి నమ్మబర్చి తమ పార్టీలోకి తీసుకురావాలని మంత్రివర్గ అనుయాయులైన వారు వాదించినట్లు తెలుస్తున్నది, పార్టీలోకి వారినితిరిగి తీసుకుంటేచ్చందుకు ముఖ్యమంత్రికి పూర్తి అధికారాలు ఇవ్వాలని వారు వాదిస్తున్నారు.

అయినా మురార్జీదేశాయ్ ఎటువంటి చాలా మందికి కష్టం కలిగించింది. అందులో ఎ ఐ సి. సి. సభ్యుడు సీనియర్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ త్రిభువన్ పాటిల్ వంటి వాళ్ళు తాము మధ్యంతర ఎన్నికల ప్రతిపాదనను పూర్తిగా వ్యతిరేకిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులలో 90 శాతంమంది ఇదే అభిప్రాయంగల ఉన్నారని శ్రీ పాటిల్ అంటున్నారు.

మురార్జీదేశాయ్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఆ సభ్యుడు సంతకాలు ఉద్యమం కూడా ప్రారంభించారు, దానితో కాంగ్రెస్ స్వతంత్ర మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేద్దామన్న ఉద్దేశాన్ని శ్రీ మురార్జీ మింగుకొని ఊరుకోవల్సి వచ్చింది స్వతంత్ర పార్టీతో చెయ్యిగలపడం పార్టీ ప్రయోజనాలకే నష్టం అని రాష్ట్ర సిండికేటు నాయకులు అభిప్రాయాన్ని బొడవడాల్సివచ్చింది.

సిండికేటు కేంద్ర నాయకత్వ విధానానికి అనుగుణంగా గుజరాత్‌రాష్ట్ర నాయకత్వాన్ని శ్రీ మురార్జీ ఒప్పించలేక పోయినందువల్ల కేంద్ర నాయకత్వంలో శ్రీమురార్జీ స్థానానికే మోసంరావచ్చనిఇక్కడి పరిణామాలు రాస్తున్నాయి. స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ మసానితో సంబంధాలుకూడా రోడే ప్రయోజనం లేకపోలేదు.

ఈ సమయంలో సంక్షోభపరిష్కారానికి మంత్రివర్గ విస్తరణ గావించాలన్న ప్రతిపాదన కూడా వచ్చుకుంటున్నారు. ఇలాంటి సందర్భంలో మంత్రివర్గ విస్తరణ పార్టీలో మరికొంత మందికి అసంతృప్తి కల్గించవచ్చనే భయంతో ఆ ప్రతిపాదన వదులుకున్నారు.

మంగళగిరి బి. డి. ఓ. వద్దకు రాయబారం

మంగళగిరి, మే 4

మంగళగిరి పంచాయతీ సమితి (ప్రాథమిక కోఆపరేటివ్ సొసైటీ (రిజిస్ట్రేషన్) తరపున శ్రీయుతులు పి. నాగేశ్వరరావు (ప్రధాన కార్యదర్శి), కె. కృష్ణదాసు, (అధ్యక్షులు), కె. నాగేంద్రరెడ్డి (ఉపాధ్యక్షులు). పి. కోటేశ్వరరావు గారలు ఈనెల 2 వ తేదీన ఉపాధ్యాయుల సమస్యలను గూర్చి చర్చించడానికి మంగళగిరి బి. డి. ఓ వద్దకు రాయబారం వెళ్ళారు.

తుఫాన్ సహాయ కార్యక్రమాలు ఉపాధ్యాయులకుకూడా వర్తించాలని, కేడర్ పోస్టులు వెంటనే చెల్లించాలని, కనీసం జీతోద్యోగులకువెంటనే వేతనాలు చెల్లించాలని, కాంట్రాక్టు ఉపాధ్యాయులను వేసవి శెలవులలోకూడా గిండవాడని, హయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రొబేషన్ ప్రకటించాలని ఈ ప్రతినిధివర్గం బి. డి. ఓ. ను అభ్యర్థించింది

పై సమస్యలపూర్తి ఈ.వో.తో చర్చించి తగిన చర్యలు గైకొంటామని బి. డి. ఓ. హామీ యిచ్చారు.

ఆర్. సి. నెం 2044 ఎం.1/70 తేది 28.4.1970 రైతెక్కడు ఉత్తరువు మేరకు, వేసవి శెలవులలో సమితిలోని పాఠశాలలు మూసివేయుటకు బి. డి. ఓ వెంటనే ఉత్తరువు ఇచ్చారు.

ప్రాథమిక ఉపాధ్యాయుల సమావేశం

మంగళగిరిలో

మంగళగిరి, మే 4

ఏప్రిల్ 25వతేదీన సేకూరుసెంటర్ క్లాసులో మంగళగిరి సమితి ప్రాథమిక కోపాధ్యాయ ఫెడరేషన్ ప్రాథమిక సభ్యుల సమావేశం జరిగింది.

సమావేశంలో శ్రీ నాగేశ్వరరావు, శ్రీ ఎ కృష్ణమూర్తి ఉపాధ్యాయులు చేసిన సమ్మె విషయమై ప్రసంగించారు.

తదనంతరం సెంటర్ కౌన్సిల్ ఎన్నికలు జరిగాయి.

మధ్యప్రదేశ్ ఐ. ఎన్. టి. యు. సి. కన్వీనర్‌గా చాగలే

ఉజ్జయిని, మే 3

మధ్య ప్రదేశ్ ఐ యన్. టి. యు. సి. ఐ విడగొట్టబడివచ్చిన కొత్తయూనిట్ కన్వీనర్‌గా శ్రీ కమల్‌చాగలే ఉంటారు. ఈవిషయాన్ని మొన్నటివరకు రాష్ట్రకార్య ఉపాధ్యక్షులుగా ఉన్న శ్రీ హీరాలాల్‌శర్మ ప్రకటించారు.

రాష్ట్రపంపర్థకు అనుబంధించబడ్డ 100 యూనియన్లలోని లక్ష ఏభైవేల సభ్యుల్లో 75 వేల మంది సభ్యులు తమతోనేఉంటారని శ్రీ శర్మ పత్రికల వారికి చెప్పారు.

నేడిక్కడ ఉజ్జయిని, నాగ్దాలో పూర్తి అయిన మధ్యప్రదేశ్ ఐ యన్. టి యు. సి 9 వ సమావేశం నుండి వాకౌట్ చేసిన 9 మందిలో శ్రీ శర్మ కూడా ఉన్నారు

సమావేశానికి 28 మంది కార్యవర్గ సభ్యులకు 21 మంది హాజరయ్యారు.

కొత్త పంథకు అనుబంధించి ఉన్న యూనియన్ ప్రతినిధులు మహాపర్ జూన్ 13 14 తేదీల్లో భోపాల్లో జరుగుతుందని శ్రీ శర్మ చెప్పారు.

ప్రస్తుత రాష్ట్ర ఐ యన్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ ఎ. వి రెడ్డి విదేశీయాత్ర కారణంగా ఈ పర్యటించలేక వచ్చిందని అయన అన్నారు.

నాగ్పూర్ సమావేశంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీల ప్రయత్నాల వలన చాలామంది పార్టీనుండి కోరోద్రిప్రయ్యారు

ఈ సమావేశానికి హాజరుకాకుండా అనేక మంది సభ్యులు దృఢనిశ్చయంగా తొలగింపబడ్డారని అయన ఆరోపించారు.

తమ కాలు బ. యన్. టి యు సి జాతీయ నాయకత్వంయందు పూర్తి విశ్వాసం వుందని శ్రీ శర్మ చెల్లడించారు.

"చైనా అధ్యక్షుడు మావో మనకూ అధ్యక్షుడు"

నక్సలైట్ల కరపత్రంలో వెల్లడి

కలకత్తా మే 3

'చైనా పార్టీ నాయకత్వం క్రింద ఎంపబడ్డ ప్రజల కూటమిలో కలవడానికి చైనా కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమంతో తమ పార్టీ కట్టుబడి ఉంటుందని నక్సలైట్లపార్టీ యొక్క మార్క్సిస్టు - లెనినిస్టుపార్టీ సేరోక్ సిద్ధాంత పత్రంలో' తెలియచేసింది

పార్టీ సిద్ధాంతవేత్త శ్రీ చారుమజుందార్ రూపొందించిన ఈ పత్రంలో "చైనా అధ్యక్షులే మన అధ్యక్షులు, చైనా మార్గమే మన మార్గం" అని నక్సలైట్లపార్టీ కేంద్ర అర్గనైజింగ్ కమిటీ పేర్కొన్నది.

ఎన్నడో జరగవలసిన భారత విప్లవం ఇప్పుడు ప్రారంభమైంది. నక్సలైట్లపార్టీ నాయకత్వాన అయుధాలు చేబూని విప్లవం బ్రహ్మాండంగా పురోగమించుతున్నది గ్రామీణ ప్రాంతాలలో పూర్వదళ్ దోపిడీ దమనకాండ విధానాన్ని భారత విప్లవకారులు బద్దలు చేస్తున్నారు. సాంప్రదాయవాదులు, అభివృద్ధి నిరోధకుల పాలన జారిపోవడం ప్రారంభమైనదని ఆ పత్రంలో తెలిపారు.

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీల నాయకత్వం రివిజనిస్టు నాయకత్వమని, రెండు పార్టీలు కార్మిక వర్గానికి బద్ధశత్రువులని ఆ పత్రంలో నిందించారు.

శ్రీపాద అమృత నాయకులు శ్రీయుతులు నాగిరెడ్డి, అజిత్ సేన్‌లు నయా రివిజనిస్టు ద్రోహులని నక్సలైట్ల పార్టీ వర్ణించింది

చైనా మార్గం భారత దేశానికి వర్తింపదని మాట్లాడటమంటే, వర్గ సంకరమార్గాన్ని అనుసరించడం, పార్లమెంటరీ విధానానికి అమ్ముడు పోవడమేనని, జాతియత శోషరిస్తు సంతా వట్టి మోసమని తెలిపింది. పార్లమెంటరీ విధానం, ఆర్థికవాదాలు రివిజనిజం రూపాలుఅని అ పత్రం ఆరోపించింది.

చైనాకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాదం, అభివృద్ధి నిరోధకుల యుద్ధ సభకాన్ని మట్టుపెట్టాల్సిందిగా ప్రజానీకానికి పిలుపిచ్చింది.

గెరిల్లా పోరాటాలద్వారా రాజకీయ, అర్థిక, సైనిక పాలనను కూలదోయడానికి వర్గశత్రువులను తుదముట్టించడానికి విస్తృత గ్రామీణ ప్రాంతాలలో సృష్టి అవుతున్న అనంతాన్యాకమైన గెరిల్లా దళాలను ఐక్యపరచి, చైనా పద్ధతిలో ప్రజా విముక్తి సైన్యం ఏర్పాటుకు పత్రం తలపెట్టింది.

గ్రామీణ ప్రాంతాలలో అక్కడక్కడా కొన్ని దోపిడీ సాయుధ గెరిల్లా దళాల ద్వారా రైతాంగ విప్లవ అధికారాన్ని స్థాపించడం, విముక్తి మండలాలను సృష్టించడం కర్తవ్యమై యున్నది అని తెలిపింది.

చైనా కమ్యూనిస్టుపార్టీలో అధ్యక్షులు మావో ప్రవేశపెట్టిన పని విధానాల అవరణ ప్రజలతో సన్నిహిత సంబంధాలను రూపొందించుకొనడం, ఆత్మవిమర్శను అవలంబించడంతో కూడిన సమగ్ర సిద్ధాంతానికి సంబంధించిన పని విధానాన్ని అమలు పరచడానికి నక్సలైట్ల పార్టీ ప్రతినబూనింది

నక్సల్‌బరీ ఉద్యమం భారతీయ విప్లవ చరిత్రలో ఒక మలుపు. భారతదేశంలో రివిజనిజం విధ్వంసనకు ప్రారంభం నక్సల్‌బరీ రాజకీయాలు, సాయుధ బలంద్వారా రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకొనే రాజకీయాలు అని ఆ సిద్ధాంతపత్రం వాదనం.

వెంగళరావుచే ప్రొద్దుటూరు గ్రామ సందర్శన

విజయవాడ, మే 4

గతనెల 26 తేది ప్రొద్దుటూరు గ్రామంలో శ్రీ అన్నయ్యశాస్త్రి హత్యజేసి, ఆయన ఇంటిని దోపిడీచేసిన దుర్ఘటన పరిశీలించుటకు, రాష్ట్ర హోం శాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న పాయంత్రం ప్రొద్దుటూరు వెళ్ళి విజయవాడ చేరుకొన్నారు.

ప్రొద్దుటూరు గ్రామంలో జరిగిన దారుణ హత్య, దోపిడీకి కారకులైనవారిని త్వరలో పట్టుకొనగలరని, గ్రామస్తులు ముందుకువచ్చి పోలీసులతో సహకరించాలని, రక్షణ దళాలను ప్రజలు ఏర్పరచుకొనాలని చెప్పారు.

ప్రజల్లో ఏర్పడిన భయాందోళనలు తొలగించుటకై తాము స్వయంగా ప్రొద్దుటూరు వెళ్ళడం జరిగిందని, పత్రికలవారితో మంత్రి అన్నారు.

ఈ దాడులకు నక్సలైట్లు కారణమని, ప్రజల రక్షణకు అవసరమైన అన్ని చర్యలు పోలీసు ప్రభుత్వం చేస్తున్నదని. హైదరాబాద్ నుండి అదనపు పోలీసు బలగం తరలించే చర్యలు తీసుకొన్నట్లుగా తెలిపాడు.

ప్రొద్దుటూరు దాడికి సంబంధించిన ముఖ్యమైన ఆధారాలు కొన్ని లభించినవని పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలియజేశారు.

మద్రాసు, మే 4

తమిళనాడులోని వార్తా పత్రికలకు 10 శాతం విద్యుత్ సరఫరా నేటి నుండి కోత పెట్టినట్లు ప్రభుత్వం ప్రకటించింది. నైవేలి విద్యుత్ కార్మికుల సమ్మెమూలంగా 40 శాతం విద్యుత్ సరఫరాకోత మూలంగా యితరత్రనష్ట నష్టాలు వచ్చాయి. మద్రాసు నగరానికి అవసరమైన విద్యుత్‌లో మూడవవంతు నైవేలి కేంద్రం నుండే సరఫరా అవుతున్నది

EDUCATIONAL

Account test-Andhra P rades for special & Departmental tests - summaries & previous years' questions/Answers available. Prospectus free - Apply to Account test institute Egmore, Madras-8.

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తూంది!

పత్రికలు, ప్రజలచే ప్రశంసించబడిన ప్రదర్శనలు

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

విజయవాడ — జింఖానా గ్రౌండ్స్‌లో

ప్రతి రోజూ 2 ఆటలు

సా॥ 6-30 రా॥ 9-45

★

ఆదివారం మ్యాటినీ మ॥ 3 గం॥

★

ప్రొఫెసర్ కేశవరావు జంటువులతో చేయించు పనులు, శ్రీ మహేశ్వర్‌బక్ కండరముల ప్రదర్శనములు, మాస్టర్ గులాం మహమ్మద్ బ్యాలెన్సు ఫీట్సు తప్పక చూడవలసినవి.

ప్రతిరోజు ఉ॥ 9 గంటలనుండి మ॥ 12 గంటలవరకు ప్రైవేట్ క్లాస్, 1వ తరగతికి అడ్వాన్సుబుకింగ్ కలదు.

SUVARNA

అగ్నేయ రైల్వే ఆస్తులకు నష్టం

నక్సలైట్ల కార్యకలాపాలవల్ల

రాయపూర్, మే 3

అగ్నేయ రైల్వే ప్రాంతంలో నక్సలైట్ల కార్యకలాపాల ఉధృతి వలన రైల్వే ఆస్తులకు అనేక లక్షల రూపాయల మేరకు నష్టం వాటిల్లిందని. అగ్నేయ రైల్వేమెన్స్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ రావు నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో తెలిపారు.

నక్సలైట్లు ఒక కలకత్తాలోనేగాక అనేక కేంద్రాలలో కార్యకలాపాలను సాగిస్తున్నారని అన్నారు.

నక్సలైట్లను అరెస్టు చేయడానికిగాని లేదా వారి కార్యకలాపాలను అణచివేయడానికిగాని ప్రభుత్వం లేదా అగ్నేయరైల్వే అధికారులు చర్యలు తీసుకొనడం లేదని అయన చెప్పారు.

కేంద్రవాణిజ్యబోర్డు పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, మే 3

కేంద్ర వాణిజ్య బోర్డు పునర్వ్యవస్థీకరించబడింది. 37 మంది సభ్యులతో ఏర్పాటైన ఈ వాణిజ్య బోర్డుకు విదేశీ వాణిజ్యశాఖమంత్రి అధ్యక్షులుగా, విదేశ వాణిజ్యశాఖ డిప్యూటీమంత్రి ఉపాధ్యక్షులుగాను వ్యవహరిస్తారు.

ఎగుమతి, దిగుమతి రంగాలపై సర్వేక్షణ జరిపే నిమిత్తం ఈ బోర్డును ఇరువురు కార్యదర్శులను కూడా నియమించారు.

శ్రీ వాసుదేవన్ నాయర్, (పార్లమెంటు సభ్యులు) శ్రీ బైజాన్ (పార్లమెంటుసభ్యులు) ఇండియన్ చేంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ప్రతినిధి భారత్ ఎగుమతి సంస్థల ప్రతినిధి బారత్ ట్యాంకులు అసోసియేషన్ ప్రతినిధులు కూడా కేంద్ర వాణిజ్య బోర్డులో సభ్యులుగా వ్యవహరిస్తారు.

ప్రభుత్వ వాణిజ్యకార్పొరేషన్ చైర్మన్, జనిజ, లోహాల వాణిజ్య కార్పొరేషన్ చైర్మన్, జాతీయ పారిశ్రామిక కార్పొరేషన్ చైర్మన్లకుకూడా వాణిజ్య బోర్డులో సభ్యత్వం వుంటుంది,

శ్రీయుతులు కె. కె బిర్లా, భరత్‌రామ్, ఆర్. ఎ. గోయెంకా, కె. కె జాజోడియా, యన్. యల్. కిర్లోస్కర్, కె. యన్. హోతి యూసఫ్‌మొహమ్మద్, యన్. మూర్గవోకలు కె యమ్. మమ్మెన్, జి. రామానుజం, రిషేప్, యన్. మహేశ్‌లాల్, నంతోష్‌సింగ్, వంతోద్‌కనోరియాలు కేంద్రవాణిజ్యబోర్డులో అనధికార సభ్యులుగా వ్యవహరిస్తారు.

రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రతినిధి కూడా సభ్యులుగా వుంటారు.

వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధి, ఉక్కు, భారీ ఇంజనీరింగ్, ఆర్థిక వ్యవహారాలు, ప్రణాళికాసంఘం, విదేశ వాణిజ్యం, కాలాలు ప్రతినిధులు వాణిజ్య బోర్డులో అధికార సభ్యులుగా వ్యవహరిస్తారు.



తెలుగులో

వి. ఐ. లెనిన్ గ్రంథాలు

★

1. సోవియట్ సోషలిస్టు ప్రజాస్వామ్యం —వి. ఐ. లెనిన్ రు. 1-80
2. మార్క్స్ - ఏంగెల్స్ - మార్క్సిజం ,, రు. 2-70
3. మార్క్సిజంయొక్క చారిత్రకాభివృద్ధిలో కొన్ని విశిష్ట లక్షణాలు ,, రు. 0-15
4. రాజ్యాంగ యంత్రం - విప్లవం ,, రు. 0-35
5. సోషలిస్టు భావశాస్త్రము, సంస్కృతి ,, రు. 0-25
6. విప్లవ పదజాలం ,, రు. 1-20
7. లెనిన్‌గురించి ఆత్మబంధువుల స్మృతులు ,, రు. 1-80
8. రాజ్యాంగ యంత్రం ,, రు. 0-10

★

పోస్టేజి అదనం - ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, (ఎలూరు రోడ్) విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్.

ADMARK



ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యం వున్నది

లైఫ్ బాయ్ సబ్బుతో స్నానం చేసి హాయి గొలిపే ఇంకేరీ లేదు. మిమ్మల్ని చాల పిల్లాపంగాను, ఆరోగ్యవంతంగాను వుంచేది ఇంకేరీ లేదు. అన్ని విధాలా లైఫ్ బాయ్ వంటి సబ్బు ఇంకేరీ లేదు.

లైఫ్‌బాయ్ మురికిలో గల సూక్ష్మ క్రిములను కడిగివేస్తుంది

హిందుస్థాన్ లీవర్ వారి విశ్వ ఉత్పత్తి

విశాలాంధ్ర విజ్ఞానపరిషత్ తరపున పబ్లిషర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ : [illegible] ప్రచురణ : [illegible]